CELEBRATING 11th YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 76 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 22 నవంబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 76 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 22 NOVEMBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## చంద్రబాబు కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారు

- కరవు రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణమే చంద్రబాబు ధ్యేయమన్న భువనేశ్వరి
- కుప్పానికి కృష్ణా జలాలు తెచ్చి దశాబ్దాల కలను నిజం చేశారని వెల్లడి
- మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపు
- కుప్పం పర్యటనలో భాగంగా తుమ్మిసి చెరువు వద్ద కృష్ణమ్మకు జలహారతి



ఆంధ్రప్రదేశ్‌ను కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, ఆ దిశగా ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు.

వివరాలు 2లో..





# రానున్న మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం

- అధికారులకు భారీ టార్గెట్ నిర్దేశించిన సీఎం చంద్రబాబు... డీటెయిల్స్ ఇవిగో!
- గృహనిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్రతి మూడు నెలలకోసారి సామూహిక గృహప్రవేశాల నిర్వహణ
- వచ్చే ఉగాది నాటికి 5 లక్షల ఇళ్లను సిద్ధం చేయాలని చంద్రబాబు ఆదేశం
- ముస్లిం మైనార్టీలకు అదనంగా రూ. 50 వేల సాయం
- ఎన్టీఆర్ హౌసింగ్ పెండింగ్ బిల్లులపై కేంద్రంతో చర్చించాలని సూచన

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో 'అందరికీ ఇళ్లు' (హౌసింగ్ ఫర్ ఆల్) హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక భారీ లక్ష్యాన్ని నిర్దేశించారు. రానున్న మూడేళ్లలో 17 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించి, పేదలకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇకపై ప్రతి 3 నెలలకోసారి లక్ష్యానికి అనుగుణంగా సామూహిక గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించాలని స్పష్టం చేశారు. శుక్రవారం సచివాలయంలో టిడ్కో, గృహనిర్మాణ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "ఎన్నికల్లో ఇచ్చిన 'హౌసింగ్ ఫర్ ఆల్' హామీని నెరవేర్చే ప్రక్రియ ఇప్పటికే మొదలైంది. ఇప్పటికే 3 లక్షలకు పైగా ఇళ్లలో సామూహిక గృహప్రవేశాలు చేయించాం. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేసి 2029 జనవరి నాటికి పూర్తి చేయాలి. కూటమి ప్రభుత్వం మొత్తం 20 లక్షల ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మిగిలిన 17 లక్షల ఇళ్లను వచ్చే మూడేళ్లలో పూర్తి చేయాలి. దీనిలో భాగంగా వచ్చే ఉగాది నాటికి 5 లక్షల ఇళ్ల సామూహిక గృహప్రవేశాలు జరగాలి" అని దిశానిర్దేశం చేశారు. ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ దీనిని బాధ్యతగా తీసుకోవాలని, త్వరలోనే టిడ్కో, గృహనిర్మాణ శాఖల సిబ్బందితోనూ సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు.

### ప్రజల సంతృప్తే ముఖ్యం

లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని సీఎం స్పష్టం చేశారు. "ప్రస్తుతం జరుగుతున్న లబ్ధిదారుల సర్వేను వేగంగా పూర్తి చేసి, అర్హుల జాబితాను గ్రామాల్లో ప్రదర్శించాలి. ప్రజలు తృప్తి చెందితేనే నాకు సంతృప్తి. లబ్ధిదారులు స్థలం కావాలని కోరితే కేటాయించండి... సొంత స్థలం ఉన్నవారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వండి. ప్రతి వివరమూ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండాలి" అని చంద్రబాబు ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన

వివరాలు 2లో..

## కర్ణాటక సీఎం మార్పు అంశం...

### కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్



- ఐదేళ్లు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారన్న డీకే శివకుమార్
- గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలో లేదని ఉద్ఘాటన
- కాంగ్రెస్ పార్టీ 140 మంది ఎమ్మెల్యేలు నా వారే అంటూ వ్యాఖ్యలు

వివరాలు 2లో..

## బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం... సీఐడీ విచారణకు హాజరైన శ్రీముఖి, నిధి అగర్వాల్

- లక్డీకాపూల్ సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరైన సినీతారలు
- బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేసిన వారిని విచారిస్తున్న సీఐడీ
- జంగిల్ రమ్మీకి ప్రమోట్ చేసిన శ్రీముఖి



పెన్ పవర్ డెస్క్:బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేసిన వ్యవహారం లో ప్రముఖ సినీ తారలు నిధి అగర్వాల్, శ్రీముఖి, అమృతా చౌదరి సీఐడీ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేసిన ప్రముఖులను సీఐడీ

వివరాలు 2లో..

## నా ఆస్తులు జప్తు చేయడం ధర్మం కాదు

### కోర్టులో చెవిరెడ్డి ఆవేదన



- లిక్కర్ స్కాంలో ఆస్తుల జప్తుపై స్పందించిన చెవిరెడ్డి
- మద్యం వ్యాపారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ
- వారసత్వ ఆస్తులను జప్తు చేయడం ధర్మం కాదని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కాం కేసులో తన ఆస్తులను, తన కుటుంబ ఆస్తులను జస్తు చేసేందుకు

వివరాలు 2లో..

## కృష్ణా జలాలపై రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి

### సీఎం చంద్రబాబుకు జగన్ లేఖ

- ఏపీ ప్రయోజనాలను కాపాడాలని విజ్ఞప్తి
- ట్రైబ్యునల్ ముందు ప్రభుత్వ వాదనలు బలహీనంగా ఉన్నాయని విమర్శ
- తెలంగాణ డిమాండ్లు, ఆల్మట్టి ఎత్తు పెంపుపై తీవ్ర ఆందోళన
- ఒక్క టీఎంసీ నీరు తగ్గినా టీడీపీ ప్రభుత్వానిదే బాధ్యత అని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:కృష్ణా నదీ జలాల వివాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు వైసీపీ అధినేత జగన్ లేఖ రాశారు. కృష్ణా జలాల వివాదాల ట్రైబ్యునల్-II(కేడబ్ల్యూడీటీ-II) ముందు త్వరలో జరగనున్న విచారణలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని ఆయన తన లేఖలో విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిలో

వివరాలు 2లో..





## పాకిస్థాన్‌లోని కంపెనీలో బాయిలర్ పేలి 16 మంది మృతి

- ఫైసలాబాద్ జిల్లాలో ఉదయం ప్రమాదం
- పరారైన ఫ్యాక్టరీ యజమాని, పోలీసులు అదుపులో మేనేజర్
- శిథిలాల కింద మరికొంతమంది ఉండవచ్చని చెబుతున్న అధికారులు

పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో గల ఒక జిగురు తయారీ కర్మాగారంలో బాయిలర్ పేలిన ఘటనలో దాదాపు 16 మంది కార్మికులు మరణించగా, ఏడుగురు గాయపడ్డారు. ఈ దుర్ఘటన లాహోర్ నుంచి 130 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫైసలా బాద్ జిల్లాలో ఉదయం సంభవించింది. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, శిథిలాల కింద మరికొంతమంది ఉండి ఉండవచ్చని

వివరాలు 2లో..

## ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల... మార్చి 16 నుంచి ఎగ్జామ్స్

- ఏపీలో 2026 పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల
- మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షల నిర్వహణ
- ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షల సమయం
- వివరాలను ప్రకటించిన సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు (BSEAP)



పెన్ పవర్ డెస్క్: ఆంధ్రప్రదేశ్‌లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల షెడ్యూల్‌ను సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు (BSEAP) శుక్రవారం ప్రకటించింది. ఈ పరీక్షలను మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్నట్లు బోర్డు వెల్లడించింది. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల

వివరాలు 2లో..

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- ఆలయ సంప్రదాయాల ప్రకారం రాష్ట్రపతికి ఘన స్వాగతం పలికిన టీటీడీ
- వేదపండితుల ఆశీర్వచనం స్వీకరించిన రాష్ట్రపతి
- హైదరాబాద్, పుట్టపర్తి కార్యక్రమాలలో పాల్గొననున్న ద్రౌపది ముర్ము

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరు మల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఉదయం పద్మావతి అతిథి గృహం నుంచి బయలుదేరిన ఆమె, తిరుమల సంప్రదాయం ప్రకారం తొలుత శ్రీ భూ వరాహస్వామి ఆలయాన్ని సందర్శించారు. అనంతరం మహాద్వారం వద్దకు చేరుకున్న రాష్ట్రపతికి టీటీడీ ఛైర్మన్

వివరాలు 2లో..



## మామిడి రైతులను కూటమి ప్రభుత్వం మోసం చేసింది



- కూటమి ప్రభుత్వం, మోసం కవల పిల్లలని ఎద్దేవా చేసిన రోజా
- మామిడి రైతులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆరోపణ
- ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన రూ.360 కోట్లను ఇప్పించడంలో సర్కారు విఫలమైందని మండిపాటు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పవన్ వర్సెస్ ముద్రగడ.... సీన్ రిపీట్ అవుతుందా ?

ఏపీ రాజకీయాల్లో ముద్రగడ పద్మనాభం అంటే తెలియని వారు లేరు. కాంగ్రెస్ నుంచి రాజకీయ అరంగేట్రం చేసి తెలుగుదేశం బీజేపీ మళ్ళీ కాంగ్రెస్ ఆ తర్వాత వైసీపీ ఇలా ముద్రగడ పద్మనాభం అర్థ శతాబ్దం రాజకీయం అంతా సాగింది. ఇక ఆయన తీరు చూస్తే ట్రెడిషనల్ పొలిటీషియన్ కాదని అంటారు. ఆయన ఒక బలమైన సామాజిక వర్గం ఆకాంక్షల సాధన కోసం పోరు బాట పట్టారు అలా రాజకీయంగా పీక్స్ లో ఉన్న వేళ ఉప ముఖ్యమంత్రి స్థాయి పదవులు అందుకునే చాన్స్ ని సైతం మిస్ చేసుకుని ఆయన తాను అనుకున్న పంథాలోనే ముందుకు సాగారని చెబుతారు.

**పెద్దాయన గా :**

ఇక ముద్రగడ కాపు సామాజిక వర్గంలో పెద్దాయనగా ఈ రోజుకీ గుర్తింపు అందుకుంటునే ఉన్నారు. ఏడు పదుల వయసు చేరువలో ఉన్న ముద్రగడ ఆ మధ్య అంతా అనారోగ్య సమస్యలతో సతమతం అయ్యారు అయితే తాను బాగానే ఉన్నాను అని కూడా ఇటీవల కాలంలో చెప్పారు. జగన్ ని 2029లో సీఎం గా చేయడానికి తన వంతుగా కృషి చేస్తాను అని ముద్రగడ చెప్పి ఉన్నారు ఆయనకు వైసీపీ కూడా పార్టీ అత్యున్నత వేదిక అయిన రాజకీయ వ్యవహారాల కమిటీలో చోటు కల్పించింది. ఇక ముద్రగడ కుమారుడు గిరికి ప్రత్తిపాడు సీట్లో ఇంచార్జి గా నియమించింది.

**పవన్ మీదకే అస్త్రం :**

అయితే వైసీపీ అధినాయకత్వం గోదావరి జిల్లాలో క్రమంగా మారుతున్న సామాజిక రాజకీయ పరిణామలను దృష్టిలో ఉంచుకుని ముద్రగడ కుటుంబం మీదనే పెను భారం పెడుతున్నట్లుగా ప్రచారం సాగుతోంది. ముద్రగడ కుమారుడు గిరిని ప్రత్తిపాడు కంటే కూడా పిఠాపురం నుంచి పోటీ చేయించే ఆలోచనలో వైసీపీ హైకమాండ్ ఉందని అంటున్నారు. ముద్రగడకు పిఠాపురంలోనూ పట్టు ఉంది. ఆయన అనుచర వర్గం పెద్ద ఎత్తున పిఠాపురంలో ఉంది. దాంతో కుమారుడికి టికెట్ ఇస్తే ముద్రగడ రంగంలోకి దిగితే ఇక పిఠాపురంలో వైసీపీ రాజకీయం నల్లేరు మీద నడక మాదిరిగా సాగిపోతుంది అని కొత్త ఆలోఅనలు వైసీపీ పెద్దలు చేస్తున్నట్లుగా చెబుతున్నారు.

**ఆమె అవుట్ :**

ఇక ప్రస్తుతం పిఠాపురం వైసీపీ ఇంచార్జిగా ఉన్న వంగా గీత పెర్ఫార్మెన్స్ మీద వైసీపీ పెద్దలు పెదవి విరుస్తున్నారు అని అంటున్నారు. మరో వైపు వంగా గీత సైతం తనకు పిఠాపురం అసెంబ్లీ సీటు వద్దని వేరే చోటకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారని కూడా ప్రచారంలో ఉంది. అయితే ఆమెకు ఇంకో చోట చాన్స్ ఇస్తారా లేదా అన్నది పక్కన పెడితే పిఠాపురంలో మాత్రం వంగా గీత అవుట్ అయినట్లే అని అంటున్నారు. ముద్రగడ పద్మనాభం ఫ్యామిలీనే ఈసారి రంగంలోకి దించి పవన్ కళ్యాణ్ ని దెబ్బ కొట్టాలని మాస్టర్ స్కెచ్ గీస్తున్నారు అని అంటున్నారు.

**మోజు తీరిపోతుందనా :**

పవన్ కళ్యాణ్ రొటీన్ రెగ్యులర్ పొలిటీషియన్ కాదని వైసీపీ భావిస్తోంది. ఆయన మీద మోజుతో 2024 ఎన్నికల్లో గెలిపించారని ఇప్పటికే కాపులలో అంతర్మధనం మొదలైందని కూటమి పాలన పట్ల అసంతృప్తి కూడా నెమ్మదిగా పెరుగుతోందని అది కాస్తా 2029 ఎన్నికల నాటికి పీక్స్ కి చేరుకుంటుందని అంచనా వేస్తోంది. అలా కనుక జరిగితే మాత్రం పిఠాపురంలో ఫ్యాన్ గిర్రున తిరిగే అవకాశాలు కూడా కొట్టి పారేయలేమని అంటున్నారు. ఒక వేళ అది జరగకపోయినా గట్టి పోటీ ఇచ్చి అయినా పవన్ ని కట్టడి చేస్తే మిగిలిన నియోజకవర్గాలలో వైసీపీకి అది ఎంతో ఉపయోగంగా ఉంటుందని కూడా భావిస్తున్నారుట. మొత్తానికి పవన్ వర్సెస్ ముద్రగడగా సీన్ ని రిపీట్ చేయాలని ఆరాటపడుతోంది అని అంటున్నారు. మరి దీనికి పెద్దాయన ముద్రగడ ఏ మేరకు స్పందిస్తారు అన్నది కూడా చూడాల్సి ఉంది అని అంటున్నారు.

# సీఐడీ విచారణకు హాజరైన శ్రీముఖి, నిధి అగర్వాల్

- మొదటి పేజి తరువాయి

అధికారులు వరుసగా విచారిస్తోన్న విషయం తెలిసిందే. ఇటీవల నటులు విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్‌లను సీఐడీ అధికారులు విచారించారు. యాప్స్‌ను ప్రమోట్ చేసిన వారిని సీఐడీ వరుసగా విచారణకు పిలుస్తోంది. హైదరాబాద్‌లోని లక్డీకాపూల్‌లోని సీఐడీ కార్యాలయానికి వీరు విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్స్ యువత ప్రాణాలను బలిగొన్న నేపథ్యంలో, వీటిని ప్రమోట్ చేసిన ప్రముఖులపై కొన్ని నెలల క్రితం కేసు నమోదైంది. రాష్ట్రంలో బెట్టింగ్ యాప్స్ అంశంపై దర్యాప్తు జరిపేందుకు ప్రభుత్వం సీఐడీ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. శ్రీముఖి జంగిల్ రమ్మీ యాప్‌ను ప్రమోట్ చేయగా, అమృత చౌదరి పలు బెట్టింగ్ యాప్స్‌కు ప్రచారం చేశారు.

# చంద్రబాబు కుప్పం వాసుల దశాబ్దాల కల నెరవేర్చారు

- మొదటి పేజి తరువాయి

కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు తీసుకువచ్చి, ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను సాకారం చేశారని ఆమె కొనియాడారు. తన కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మూడో రోజైన శుక్రవారం ఆమె పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి**

పర్యటనలో భాగంగా నడింపల్లి గ్రామంలోని గంగమ్మ ఆలయంలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని, వారితో కలిసి కోలాటం ఆడి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే గొప్ప సంకల్పంతో చంద్రబాబు గారు డ్వాక్రా సంఘాలను స్థాపించారు. నేడు ఆ మహిళలు వేల కోట్ల రూపాయల రుణాలు తీసుకుని, వాటిని సకాలంలో చెల్లిస్తూ పారిశ్రామికవేత్తల స్థాయిలో నిలుస్తున్నారు. మహిళలు తలచుకుంటే ఏదైనా సాధించగలరు. మన వల్ల కాదు అనే భావన నుంచి బయటకు రావాలి. ఎదురయ్యే సవాళ్లను పాఠాలుగా స్వీకరించి ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. మహిళల్లోని ప్రతిభను గుర్తించి, వారికి సరైన శిక్షణ ఇచ్చి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో 'ఎలీప్' సంస్థ చేస్తున్న కృషిని ఆమె అభినందించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కూడా మహిళల ఆర్థిక ప్రగతికి టైలరింగ్, మగ్గం, చికెన్ కారీ వర్క్ వంటి రంగాల్లో శిక్షణ ఇస్తున్నామని వివరించారు. నడింపల్లి గ్రామంలో ప్రభుత్వం ద్వారా 198 మందికి పింఛన్లు, టిడ్కో కింద 62 గృహాలు, రూ.1.30 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణం జరిగిందని, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా అనేక కుటుంబాలు లబ్ధి పొందాయని తెలిపారు.

**అభివృద్ధి, సంక్షేమంలో ఏపీ నంబర్ వన్**

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే చంద్రబాబు సంకల్పమని భువనేశ్వరి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. "చంద్రబాబు గారి దూరదృష్టితో కుప్పానికి నీటి కష్టాలు శాశ్వతంగా తీరాయి. కుప్పంలోని ప్రతి గ్రామం పచ్చగా కళకళలాడాలన్నదే ఆయన ఆకాంక్ష. ఇటీవల కుప్పానికి 7 పరిశ్రమలు వచ్చాయి, త్వరలోనే మరో 8 సంస్థలు రానున్నాయి. వీటితో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి" అని ఆమె అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ప్రజలు భయం గుప్పిట్లో జీవించారని, ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వేచ్ఛ లభించిందని పేర్కొన్నారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతూ, మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. 'నిజం గెలవాలి' యాత్రలో, ఎన్నికల సమయంలో నామినేషన్ వేయడానికి వచ్చినప్పుడు కుప్పం ప్రజలు చూపిన ఆదరణ, సహకారం మరువలేనిదని, వారి రుణం తీర్చుకోలేనిదని భువనేశ్వరి భావోద్వేగంగా ప్రసంగించారు.

**కృష్ణమ్మకు జలహారతి**

అనంతరం తుమ్మిసి పెద్ద చెరువు వద్ద నిర్వహించిన జలహారతి కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. కృష్ణా జలాలకు శాస్త్రోక్తంగా పూజలు చేసి హారతి ఇచ్చారు. అంతకుముందు, ఆమె శాంతిపురం నుంచి తుమ్మిసి వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. బస్సులోని మహిళా ప్రయాణికులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ క్రమంలో, ఉచిత ప్రయాణ పథకం నిబంధనల ప్రకారం మహిళా కండక్టర్ ఆమెను ఆధార్ కార్డు అడగగా, విధి నిర్వహణ పట్ల ఆమెకున్న అంకితభావాన్ని భువనేశ్వరి అభినందించారు.

# కృష్ణా జలాలపై రాష్ట్ర ప్రయోజనాలను కాపాడండి

- మొదటి పేజి తరువాయి

763 టీఎంసీల నీటిని తమ రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్న విషయాన్ని జగన్ ప్రస్తావించారు. ట్రైబ్యునల్ ఈ డిమాండ్‌కు అంగీకరిస్తే ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తన తుది వాదనలను బలంగా వినిపించి, ఏపీకి జరగబోయే నష్టాన్ని నివారించాలని సూచించారు. ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడటంలో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని జగన్ ఆరోపించారు. "ప్రభుత్వం ట్రైబ్యునల్ ముందు బలహీనమైన వాదనలు వినిపిస్తోంది. రాయలసీమ ప్రాజెక్టుల విషయంలోనూ ప్రభుత్వ వైఖరి నిర్లక్ష్యంగా ఉంది" అని లేఖలో పేర్కొన్నారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తును 519.16 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచేందుకు అవసరమైన భూసేకరణకు కర్ణాటక ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని కూడా జగన్ ప్రస్తావించారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వ వైఖరి సరిగా లేకపోవడం వల్లే పొరుగు రాష్ట్రాలు ఏపీకి నష్టం కలిగించే చర్యలు తీసుకుంటున్నాయని విమర్శించారు.

1996లో చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఆల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచే పనులు మొదలయ్యాయని, అప్పుడు రైతులు, ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేసినా ఆయన పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఆల్మట్టి ఎత్తు పెంపునకు బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ అనుమతి ఇచ్చిందని, 2014లో కూడా టీడీపీ ప్రభుత్వం కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులుకుందని ఆరోపించారు. "ఈ కీలక తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరించి, కృష్ణా జలాలపై మన హక్కులను కాపాడాలి. బచావత్ ట్రైబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీల నికర జలాల్లో ఒక్క టీఎంసీ తగ్గినా, అందుకు టీడీపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది" అని జగన్ తన లేఖలో స్పష్టం చేశారు.

# ఏపీలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ విడుదల... మార్చి 16 నుంచి ఎగ్జామ్స్

- మొదటి పేజి తరువాయి

నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ ప్రకటనతో విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై స్పష్టత వచ్చింది. హాల్ టికెట్లు, ఇతర వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ bse.ap.gov.in ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

పరీక్షల తేదీల పూర్తి వివరాలు

మార్చి 18: సెకండ్ లాంగ్వేజ్
మార్చి 20: ఇంగ్లీష్
మార్చి 23: గణితం
మార్చి 25: ఫిజిక్స్ (భౌతికశాస్త్రం)
మార్చి 28: బయాలజీ (జీవశాస్త్రం)
మార్చి 30: సోషల్ స్టడీస్ (సాంఘికశాస్త్రం)
మార్చి 31: ఫస్ట్ లాంగ్వేజ్ (కాంపోజిట్ పేపర్-2)
ఏప్రిల్ 1: %ూూూజ% సెకండ్ లాంగ్వేజ్ (పేపర్-2)

# కర్ణాటక సీఎం మార్పు అంశం... కీలక వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్

కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెరదించారు. ఐదేళ్ల పాటు సిద్ధరామయ్యనే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, ఆయనకు తాము పూర్తిగా సహకరిస్తామని స్పష్టం చేశారు. గ్రూపు రాజకీయాలు చేయడం తన రక్తంలోనే లేదని ఆయన అన్నారు. ఎవరో కొంతమంది మాత్రమే కాదని, కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు కూడా తనవారే అని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని సిద్ధరామయ్య చెప్పారని, ఈ నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీలో అధిష్ఠానం పెద్దలను కలిశారని ఆయన అన్నారు. వారు మంత్రి పదవుల కోసమే కలిసి ఉంటారని, అది సహజమేనని, ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. మంత్రి పదవి కోసం వారు ముఖ్యమంత్రిని కూడా కలిశారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలు తమంతట తామే వెళ్లారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 140 మంది ఎమ్మెల్యేలు మంత్రి పదవులకు అర్హులేనని, వారికి ఏ బాధ్యత అయినా అప్పగించవచ్చని శివకుమార్ అన్నారు. ఐదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని సిద్ధరామయ్య స్పష్టం చేశారని, ఆయనకు తాను శుభాకాంక్షలు చెబుతున్నానని అన్నారు. మేమంతా కలిసి పనిచేస్తామని అన్నారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశం తరచూ చర్చనీయాంశంగా మారుతోంది. డీకే శివకుమార్ వర్గానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఢిల్లీ బాట పట్టడంతో తాజాగా మరోసారి కర్ణాటక రాజకీయాలు వేడెక్కాయి. సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఆయన వర్గం కోరుకుంటోంది. ఈ మేరకు అధిష్ఠానంపై ఒత్తిడి తేవడానికి ఎమ్మెల్యేలు ఢిల్లీకి వెళ్లారు. ఈరోజు డీకే శివకుమార్ వర్గం ఎమ్మెల్యేల బృందం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశం కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

**సీఎం మార్పు ప్రచారాన్ని కొట్టిపారేసిన సుర్జేవాలా**

నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ రణ్?దీప్ సుర్జేవాలా తోసిపుచ్చారు. కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ చేస్తున్న దుష్ప్రచారమని ఆయన ఆరోపించారు. సిద్ధరామయ్య, శివకుమార్‌లతో తాను చర్చలు జరిపానని కూడా ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మార్పు అంటూ పార్టీకి చెందిన వారెవరూ బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆయన హెచ్చరించారు.

**స్పందించిన సిద్ధరామయ్య**

నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం మాత్రమే నిర్ణయం తీసుకుంటుందని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఖర్గే, గాంధీల నిర్ణయమే శిరోధార్యమని అన్నారు. అధిష్ఠానం మాటకు తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉంటామని తెలిపారు. మరోవైపు, ఈరోజు ఉదయం సిద్ధరామయ్య పార్టీ అధినేత ఖర్గేకు ఫోన్ చేశారు. నిత్యం ముఖ్యమంత్రి మార్పు అంశంపై మాట్లాడుతుండటం రాష్ట్రంలో పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని ఆయన వివరించారు. ఈ అంశానికి తెరదించుతామని ఖర్గే ఆయనకు హామీ ఇచ్చారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- మొదటి పేజి తరువాయి

బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికారు. ధ్వజస్తంభానికి నమస్కరించుకున్న అనంతరం రాష్ట్రపతి గర్భాలయంలోకి ప్రవేశించి శ్రీవారి మూలవిరాట్టును దర్శించుకున్నారు. ఆమె వెంట రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు రాష్ట్రపతికి వేదాశీర్వచనం అందించారు. టీటీడీ ఛైర్మన్, ఈవో కలిసి శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, 2026 టీటీడీ క్యాలెండర్, డైరీలను అందజేశారు. గురువారమే తిరుపతికి చేరుకున్న రాష్ట్రపతి, మొదట తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. సాయంత్రం తిరుమలకు చేరుకున్న ఆమెకు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, టీటీడీ అధికారులు స్వాగతం పలికారు.

తిరుమల పర్యటన ముగించుకుని రాష్ట్రపతి హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్ 2025ను ఆమె ప్రారంభించనున్నారు. రేపు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో జరగనున్న శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యుత్సవాలలో ఆమె పాల్గొంటారు.

# పాకిస్థాన్‌లోని కంపెనీలో బాయిలర్ పేలి 16 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే ఫ్యాక్టరీ యజమాని పరారీ కాగా, మేనేజర్‌ను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పేలుడు తీవ్రత అధికంగా ఉండటం వల్ల సమీపంలోని భవనాలు కూడా దెబ్బతిన్నాయని ఫైసలాబాద్ డిప్యూటీ కమిషనర్ రాజా జహంగీర్ అన్వర్ మీడియాకు వెల్లడించారు. సహాయక బృందాలు ఇప్పటివరకు శిథిలాల నుంచి 15 మృతదేహాలను వెలికి తీశాయని, గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించామని ఆయన తెలిపారు. జిల్లా యంత్రాంగం మొత్తం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ దుర్ఘటనలో ప్రాణనష్టం సంభవించినందుకు పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ప్రమాదంపై ఫైసలాబాద్ కమిషనర్ నుంచి నివేదిక కోరినట్లు తెలిపారు.

# మామిడి రైతులను కూటమి ప్రభుత్వం మోసం చేసింది

కూటమి ప్రభుత్వం, మోసం రెండూ కవల పిల్లల్లా మారిపోయాయని, అన్నం పెట్టే రైతులను చంద్రబాబు సర్కారు దారుణంగా మోసం చేస్తోందని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రస్థాయిలో విమర్శించారు. మామిడి రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, దీనివల్ల సుమారు 45 వేల మంది రైతులు రూ.180 కోట్లు నష్టపోయారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు. అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో మామిడి రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడంతో మాజీ సీఎం జగన్ వారిని ఆదుకునేందుకు పర్యటనకు సిద్ధమయ్యారని రోజా గుర్తుచేశారు. దీంతో భయపడిన కూటమి ప్రభుత్వం, హడావుడిగా 4.50 లక్షల టన్నుల తోతాపురి మామిడిని ఫ్యాక్టరీలకు తరలించిందని పేర్కొన్నారు. అప్పుడు కిలో మామిడికి ప్రభుత్వం రూ.4, ఫ్యాక్టరీలు రూ.8 కలిపి మొత్తం రూ.12 చెల్లిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

నెలలు గడిచాక, రైతు సంఘాలు ఆందోళన చేయడంతో ప్రభుత్వం తన వాటా రూ.180 కోట్లు విడుదల చేసిందని, కానీ ఫ్యాక్టరీలు ఇవ్వాల్సిన రూ.360 కోట్లు మాత్రం ఇప్పటికీ చెల్లించలేదని రోజా విమర్శించారు. పైగా, ఫ్యాక్టరీ యాజమాన్యాలు హామీ ఇచ్చినట్లు కిలోకు రూ.8 బదులుగా, కేవలం రూ.3 నుంచి రూ.4 మాత్రమే చెల్లిస్తున్నాయని రైతులు తన వద్ద ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు.

ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని, ఫ్యాక్టరీల నుంచి రైతులకు కిలోకు రూ.8 చొప్పున రావాల్సిన రూ.360 కోట్లను వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. రైతుల న్యాయమైన పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఎప్పుడూ ఉంటుందని రోజా స్పష్టం చేశారు.

# నా ఆస్తులు జప్తు చేయడం ధర్మం కాదు కోర్టులో చెవిరెడ్డి ఆవేదన

- మొదటి పేజి తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం అనుమతిని ఇవ్వడంపై వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కుంభకోణంతో తనకు ఎలాంటి ప్రమేయం లేదని, ఒక్క రూపాయి కూడా మద్యం వ్యాపారం ద్వారా సంపాదించలేదని ఆయన స్పష్టం చేశారు. ఈరోజు విజయవాడ ఏసీబీ కోర్టులో ఈ మేరకు ఆయన తన వాదన వినిపించారు. "నాకు లిక్కర్ వ్యాపారంతో ఎటువంటి సంబంధం లేదు. నేను సంపాదించిందంతా రియల్ ఎస్టేట్ ద్వారానే. కష్టపడి సంపాదించిన నా ఆస్తులను లిక్కర్ ద్వారా సంపాదించినట్లు ఆరోపించడం బాధాకరం. వందల ఏళ్లుగా మా కుటుంబానికి సంక్రమించిన వారసత్వ ఆస్తులను అటాచ్‌మెంట్ చేయడం ధర్మం కాదు" అని చెవిరెడ్డి అన్నారు. ఈ కేసుల వల్ల తన కుటుంబం

మొత్తం చిన్నాభిన్నమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను మాట్లాడకపోతే నిజంగానే తప్పు చేశానని ప్రజలు అనుకుంటారని, అందుకే వాస్తవాలు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. "కూటమి ప్రభుత్వం సంతృప్తి చెందే వరకు నన్ను జైలులో ఉంచినా భయపడను. ఎన్ని రోజులైనా జైలులో ఉండటానికి సిద్ధంగా ఉన్నాను" అని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు.

# రానున్న మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం

- మొదటి పేజి తరువాయి

(PMAY 1.0) కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ఇస్తున్న అదనపు సాయాన్ని ఇకపై ముస్లిం మైనార్టీలకు కూడా వర్తింపజేస్తామని ప్రకటించారు. దీని ద్వారా 18 వేల మంది ముస్లిం మైనార్టీ లబ్ధిదారులకు అదనంగా రూ. 50 వేల చొప్పున సాయం అందుతుందని, దీనికి రూ. 90 కోట్లు అవసరమవుతాయని వివరించారు.

**పెండింగ్ బిల్లులపై కేంద్రంతో సంప్రదింపులు**

గత ప్రభుత్వ కక్షసాధింపు చర్యల వల్ల 2014-19 మధ్య కాలంలో నిర్మించిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ స్కీమ్‌కు సంబంధించిన రూ. 920 కోట్ల బిల్లులు నిలిచిపోయాయని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. "గత ప్రభుత్వం ఏ విధంగా ఈ బిల్లులను అడ్డుకుందో కేంద్రానికి వివరించి, వాటిని తిరిగి రాబట్టేందుకు సంప్రదింపులు జరపండి. గతంలో నరేగా పనులకు సంబంధించి ఆగిపోయిన బిల్లులను కూడా ఇదే తరహాలో తిరిగి వచ్చేలా చేశాం. అదే పద్ధతిలో ఈ హౌసింగ్ బిల్లులను కూడా సాధించాలి" అని అధికారులను ఆదేశించారు. 2014-19 మధ్య 8 లక్షల ఇళ్లు, 2019-24 మధ్య 5.80 లక్షల ఇళ్లు నిర్మించినట్లు అధికారులు ఈ సమావేశంలో వివరించారు. ఈ సమీక్షలో గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో పాటు టిడ్కో, హౌసింగ్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కళాశాల ప్రిన్సిపల్ గది, స్టాఫ్ రూమ్ ల ఆధునికీకరణకు సాకారం

- రూ.2లక్షలు విరాళం అందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త వంటిపల్లి.
- దాత చేతుల మీదుగా గదుల ప్రారంభం.

**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 21:**ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా ఆధునికీకరించిన ప్రిన్సిపల్ గది, స్టాఫ్ రూమ్ లను ప్రముఖ పారిశ్రామికవేత్త, కొత్తపేట రైస్ మిల్లర్స్ సంఘం అధ్యక్షులు వంటిపల్లి పాపారావు ప్రారంభించారు. ఈ రెండు గదుల ఆధునీకరణ కోసం వంటిపల్లి పాపారావు రూ. 2లక్షలు విరాళంగా అందించారు. ఆధునికీకరణ పూర్తవడంతో గదులను శుక్రవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. జూనియర్ కళాశాల అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేస్తున్న దాత పాపారావును పలువురు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నల్లమిల్లి సురేష్ రెడ్డి, గారపాటి త్రిమూర్తులు, గుణ్ణం వీర్రాజు, కాలా సాయిబాబు, చల్లా వెంకటేశ్వరరావు,అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## జగ్గంపేటలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం




**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 21:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం జగ్గంపేట పంచాయతీ కార్యదర్శి జి.శివ ఆధ్వర్యంలో జగ్గంపేటలోని మంచినీళ్లు చెరువు పరిసర ప్రాంతాలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించి 108 మంది పారిశుద్ధ్య కార్మికులతో మంచినీటి చెరువు వద్ద ఉన్నటువంటి చెత్త, చెదారాలు, తుప్పలు తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డివిజనల్ పంచాయతీ అధికారి బాలామణి హాజరై పనులను పరివేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎక్కడైతే ఎక్కువ భాగం చెత్త చెదారాలు వంటివి ఉంటాయో అటువంటి ప్రదేశాలను గుర్తించి శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మూర్తి, జగ్గంపేట మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, మరియు పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.




## జనార్ధన స్వామిని దర్శించుకున్న భక్తులు

**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 21:**పోలీ స్వర్గం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు లో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. వివిధ జిల్లాలో రాష్ట్రాలు భక్తులు బస్సుల్లో వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు సాదర స్వాగతం పలికారు.భక్తులంతా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందించారు. మహా పవిత్రమైన పోలి స్వర్గం రోజున జనార్ధన స్వామి దర్శనం చాలా ఆనందాన్ని కలిగించిందని భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# మెనూ సక్రమంగా అమలు చేయాలి

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ రాజ్






**మారేడుమిల్లి / రంపచోడవరం, పెన్ పవర్ ,నవంబర్ 21** ఏజెన్సీ ప్రాంతంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ అమలు తప్పనిసరి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బచ్చు స్మరణ్ రాజ్ ఆదేశించారు. శనివారం ఆయన మారేడుమిల్లి ఏకలవ్య పాఠశాలను అకస్మికంగా పరిశీలించారు. వంటశాల, ఆహార నాణ్యత, పారిశుధ్యాన్ని సమీక్షించిన ప్రాజెక్ట్ అధికారి విద్యార్థులకు వేడి ఆహారం, కాచి చల్లార్చిన నీరు తప్పనిసరిగా అందించాలని సూచించారు. అనంతరం ఆకు మామిడి కోట వారపు సంతను పరిశీలించిన ఆయన, నిత్యవసర వస్తువుల నాణ్యతపై విక్రేతలను అప్రమత్తం చేశారు. గిరిజనులతో మాట్లాడి వారి అవసరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీర్లు శ్రీనివాసరావు, చైతన్య, ఎంపీడీవో కిషోర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## చెముడులంకలో వైభవంగా అయ్యప్ప పడిపూజ



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 21:**ఆలమూరు మండలం చెముడులంక శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపం వద్ద అయ్యప్ప స్వామి పడిపూజ ఎంతో వైభవంగా జరిగింది. ఆ గ్రామానికి చెందిన కూసు శ్రీనివాస్ గురు స్వామి పీఠం స్వాములు అంతా కలిసి ఈ పడిపూజను నిర్వహించారు. తొమ్మిది అయ్యప్ప విగ్రహాలను తీసుకొచ్చి పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు చేశారు.చొప్పెల్ల శివాలయ ప్రధాన అర్చకులు రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో పూజాది అభిషేక కార్యక్రమాలు చేపట్టారు. లంక గ్రామాల్లో మాల ధరించిన అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బడుగువానిలంక గ్రామానికి చెందిన కొమ్ముల శివ స్వామి భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వివిధ పేఠాలకు చెందిన గురుస్వాములు గారపాటి శివన్నారాయణ స్వామి, పడాల వెంకటేశ్వరరావు స్వామి,బోణం లక్ష్మణ స్వామి, తమ్మన శ్రీనివాస్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 21:** మండలంలోని జొన్నాడ గ్రామంలో గోదావరి ఏటిగట్టు వద్ద పేరంటాలమ్మ గుడి సమీపంలో ఉన్న రైతుల విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సొసైటీ చైర్మన్ మేడపాటి రామారెడ్డి ,కర్రి చిరంజీవి రెడ్డి కలిసి కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావును కోరారు. శుక్రవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన ప్రజా దర్బార్లో వారు వినతి పత్రాన్ని ఎమ్మెల్యే బండారుకు అందజేశారు. ఇటీవల విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్లు ఎవరో గుర్తుతెలియని దుండగులు దొంగిలించారని దానితో ఆ ప్రాంతంలోని రైతులు విద్యుత్ సమస్యలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే బండారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ సంభాషణ ద్వారా మాట్లాడారు. ఆ ప్రదేశంలో మరొక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి రైతుల సమస్యను తొలగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యేక పారిశుద్ధ్యనికి కేరాఫ్ నవాబుపేట




**ఎంపీడీవో రాజు**

**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 21:**జీరో వేస్ట్ మేనేజ్మెంట్లో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్యనికి కేరాఫ్ అడ్రస్ గా నవాబుపేట నిలుస్తుందని ఎంపీడీవో ఏ.రాజు అన్నారు. మండలంలోని నవాబుపేటలో ఆయన ఆధ్వర్యంలో పచ్చదనం, పరిశుభ్రత కోసం చెత్త సంపద కేంద్రం, గ్రామ చెరువులు, రోడ్ల పరిసరాలు, డ్రైనేజీలు శుక్రవారం శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ అండ్ గ్రీన్ కోసం నవాబుపేట గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణకు మండల పరిధి పంచాయతీ కార్యదర్శులు, 70 మంది గ్రీన్ అంబాసిడర్ల లతో కలిసి ఏకకాలంలో గ్రామంలో 348 గృహాలకు చెందిన చెత్తను సేకరించి రిక్షాలు, ట్రాక్టర్ల పై తరలింపులు పూర్తి చేశామని తెలిపారు. అలాగే స్థానిక సిబ్బంది నుంచి పారిశుధ్య నిర్వహణపై వివరాలు సేకరించి గ్రామ శివారులలో క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు తెలిపారు. మరి ముఖ్యంగా చెత్త సంపద కేంద్రాలను వినియోగిస్తూ పంచాయతీకి ఆదాయ వనరుగా మార్చుకోవాలని ఆయన ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ద్వారా సిబ్బందికి, గ్రామస్తులకు వివరించారు. అలాగే ప్రశాంత వాతావరణానికి, జీవవైవిధ్యానికి ఆలంబనగా నిలిచే వివిధ రకాల మొక్కలను గ్రామ పరిధిలో నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా డ్రైనేజీలను అనునిత్యం శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. పంచాయతీ ద్వారా అందజేసిన డస్ట్ బిన్లలో తడి, పొడి చెత్త వేరువేరుగా గ్రామస్థులు తప్పకుండా సేకరించి పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలన్నారు. ఆ విధంగా చేయడం వలన పారిశుద్ధ్య సిబ్బంది విధి నిర్వహణకు ఎస్ డబ్ల్యూపిసి షెడ్లలో వర్మీ కంపోస్ట్ తయారీకి సహకారం అందించిన వారవుతారని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గురుచంద్ర స్వరూప్, మాజీ ఉపసర్పంచ్ నామాల సత్తిబాబు, కార్యదర్శిలు బి.వెంకట రత్నం, సాయి ప్రసాద్, ఎస్.వీర్రాజు వి.హనుమ, పి.వెంకటలక్ష్మి, వి.వేణి, సిహెచ్.సుభాష్, సిహెచ్.వీర వెంకటరెడ్డి, సిహెచ్.వీరమాత, వీరన్న చౌదరి, పద్మావతి, వై.అయ్యన్న, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వుడతా వెంకటేశ్వరరావుకు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రశంస



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 21:**ఆలమూరు మండలంలోని చింతలూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వుడతా వెంకటేశ్వరరావుకు అరుదైన గౌరవం దక్కింది. రాష్ట్ర విద్య, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ తన ట్విట్టర్ ఖాతాలో వుడతా వెంకటేశ్వరరావును అభినందిస్తూ వీడియో పోస్ట్ చేశారు. బోధనలో వెంకటేశ్వరరావు అనుసరిస్తున్న వినూత్న పద్ధతులు ఆకట్టుకునేలా ఉన్నాయని ప్రశంసించారు. తన కుమార్తె వైష్ణవిని తాను బోధించే ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తూ ప్రజలకు ప్రభుత్వ బడులపై నమ్మకం కల్పించేలా మార్గదర్శకులుగా నిలిచారని ప్రశంసించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ తో సహా వివిధ సామాజిక అంశాలపై స్ఫూర్తిదాయకమైన బోధనతో విద్యార్థుల్లో చైతన్యం నింపేలా ఉన్న వీడియోలు బాగున్నాయని అభినందించారు. విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రశంసలు అందుకున్న వెంకటేశ్వరరావును పలువురు అభినందించారు.

# పలు భక్తి కార్యక్రమాల్లో పాల్గొన్న ముదునూరి మురళి కృష్ణంరాజు







**ప్రత్తిపాడు, పెన్ పవర్, నవంబర్ 21** : నియోజకవర్గ వైయస్సార్‌సిపి నాయకులు, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు శుక్రవారం ప్రత్తిపాడు మండలంలోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ భక్తి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాచపల్లి గ్రామంలో చిన్న సారిపల్లి వారి గంగాలమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనసమారాధన మహోత్సవంలో పాల్గొన్న మురళిరాజు అన్నదాన కార్యక్రమం కోసం 5 వేల రూపాయలు విరాళం అందజేశారు. ధర్మవరం గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి సన్నిధిలో ప్రారంభమైన చతుర్ధ సప్తాహ మహోత్సవాల మొదటి రోజుకు కమిటీకి వారికి 8 వేల రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీనివాస్, సర్పంచ్ సారిపల్లి లోవలక్ష్మి, ఉప సర్పంచ్ పెద్దిరెడ్డి నానిబాబు, వోమ్మి వెంకటరమణ, గొర్రెల రాంబాబు, నార్పిరెడ్డి వీరబాబు, ద్రాక్షరపు సత్తిబాబు, సమాన శివాజీ, ఎంపీటీసీ నానిపల్లి చంటి, కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, గంగాలమ్మ కమిటీ సభ్యులు మరియు కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, జువ్వల దొరబాబు, పోకనాటి వెంకటేశ్వరరావు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధి, భక్తి కార్యక్రమాల ప్రోత్సాహం, గ్రామీణ ప్రజలతో అనుబంధం పెంపొందించడంలో భాగంగా మురళిరాజు పర్యటనలు కొనసాగుతాయని స్థానిక నాయకులు తెలిపారు.

# మత్స్యకారుల అభివృద్ధే లక్ష్యం గా ప్రభుత్వం చర్యలు

గోదావరిలో చేప,రొయ్య పిల్లలను వదిలిన కలెక్టర్ కీర్తి చేకూరి , ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 21** ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ధవళేశ్వరం కంచర్ల ఘాట్ వద్ద గోదావరిలో 50 లక్షల చేపపిల్లలు, 5 లక్షల రొయ్యపిల్లలను విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, మత్స్యకార కుటుంబాల సంక్షేమం ప్రభుత్వానికి ప్రాధాన్యమని తెలిపారు. చేపల వనరుల పెంపుతో పాటు, లైసెన్స్ వ్యవస్థను కచ్చితంగా అమలు చేయడం తో ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వ పథకాల పరిధిలోకి తీసుకురావడమే లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో సుమారు 4 వేల మంది వేట వృత్తిలో ఉన్నప్పటికీ, అనేక మంది లైసెన్స్ లేకుండా పని చేస్తుండటాన్ని గుర్తించామన్నారు.

ఈ నెలాఖరులోగా ప్రతి మత్స్యకార కుటుంబం రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలనే దిశగా మత్స్య, రెవెన్యూ శాఖలకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. సచివాలయంలో రూ.120 (బోట్, నెట్), రూ.50 (విసురవల) ఫీజుతో లైసెన్స్ దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని, లైసెన్స్ పొందినవారికి గ్రూప్ ఇన్సూరెన్స్‌తో పాటు అన్ని పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ అన్నారు. సభాధ్యక్షులు, రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, దేశంలో చేపల ఉత్పత్తిలో 25.64% , రొయ్యల ఉత్పత్తిలో 75% ఆంధ్రప్రదేశ్ నుండి వస్తుందని తెలిపారు. వ్యవసాయంతో పాటు సమాన ప్రాధాన్యంతో ఆక్వా రంగాన్ని కూడా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, రాష్ట్ర జీడీపీ , ప్రజల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మత్స్యకారుల జీవనాధారాన్ని కాపాడేందుకు చేపలు పెరిగే కాలంలో వేట నిషేధాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని బుచ్చయ్య చౌదరి తెలియ చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ మత్స్యకారుల సహకార సంఘ ఇద్దరు అధ్యక్షులకు సత్కారం,ఫిష్ సీడ్ ఫామ్, మొంత తుఫానులో ఉత్తమ సేవలను అందించినందుకు ఉత్తమ గ్రామ మత్స్య సహాయకులకు సత్కారం, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల లో యుజి , పిజీ విద్యార్థులకు గ్రాడ్యుయేట్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ విజయవంతంగా పూర్తి చేసిన 30 మందికి సర్టిఫికెట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, జేడీ ఫిషరీస్ ఎన్. నిర్మలా కుమారి, మత్స్య కారులు స్థానిక ప్రజా ప్రతినిధులు మండల నాయకులు మత్స్యేటి ప్రసాద్, రాష్ట్ర కుమ్మరి శాలివాహన డైరెక్టర్ పందురి అప్పారావు, పుక్కళ్ల రాజు, తలారి మూర్తి, ఎడ్ల మహేష్, గుర్రాల వెంకట్రావు, ఆళ్ల ఆనందరావు, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, పంచాయితీ కార్యదర్శి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లిలో అభివృద్ధి పనులకు శ్రీకారం



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 21**:కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో అభివృద్ధి పనులు వేగం పందుకోనున్నాయి. ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి పలు పనులకు శుభారంభం చేశారు. స్వాతంత్ర సమరయోధుల స్థూపాన్ని మరో అనుకూల ప్రదేశంలో పునరావస్థాపన చేసే పనులు ప్రారంభించారు.తరువాత ఆలయ పరిసరాల్లో ఉన్న సమస్యలు, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని క్యూ లైన్ల ఏర్పాటు, సౌకర్యాల విస్తరణపై అర్చకులతో అధికారులు సమీక్షించారు. భక్తులందరికీ మరింత మెరుగైన సేవలు అందించే దిశగా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# సంఘ సేవకులు, కైలాస భూముల నిర్మాత పట్టపగలు కు సతీ వియోగం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్ 21, :** సంఘ సేవకులు, కైలాస భూముల నిర్మాత పట్టపగలు వెంకట్రావు సతీమణి శ్రీమతి పట్టపగలు అనంత రామలక్ష్మి, శుక్రవారం ఉదయం నోటి క్యాన్సర్ వ్యాధికి చికిత్స పొందుతూ విశాఖపట్నం అపోలో హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు. శ్రీమతి అనంత రామలక్ష్మి 1954 సంవత్సరం జనవరి నెలలో ముమ్మిడివరం గ్రామం లోని మండే వెంకట్రావు, శ్రీమతి అచ్చియమ్మ దంపతులకు ముగ్గురు సంతానం లో ప్రథమ కుమార్తెగా జన్మించారు. శ్రీమతి అనంత రామలక్ష్మి మెట్రిక్ వరకు చదువుకున్నారు. తర్వాత 1969 వ సంవత్సరంలో వేమగిరికి చెందిన పట్టపగలు వెంకట్రావు తో వివాహము జరిగినది. ఈ దంపతులకు నలుగురు ఆడపిల్లలు కాగా శ్రీమతి అనంతలక్ష్మి సంఘ సేవలో ముందు ఉంటూ రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి తరపున ఇన్నర్ వీల్ క్లబ్ చైర్మన్ గా పనిచేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సొంతంగా అనంత సేవానికేతన్ సంస్థ ను స్థాపించి బొమ్మూరులోని బబ్బర్ సింగ్ కాలనీలో గృహ నిర్మాణాలు జరిపారు. నగరం లో మంగళవారం పేట లోని మున్సిపల్ స్కూలును దత్తత తీసుకుని భవనాలు నిర్మించి ఫర్నిచర్, విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ లు అందజేశారు. సంఘ సేవలో భర్త పట్టపగలు వెంకట్రావుకు చేదోడు వాదోడుగా ఉంటూ శ్రీమహాకాళేశ్వరాలయం నిర్మాణంలో పాలుపంచు కున్నారు. అనంతసేవానికేతన్ నుంచి సమాజంలో సేవా కార్యక్రమాలు చేస్తున్న వ్యక్తులను, ప్రముఖులను గుర్తించి అనంత సేవా పురస్కారాలను ప్రధానం చేసేవారు. శ్రీమతి అనంతలక్ష్మి పార్థవ దేహాన్ని విశాఖపట్నం నుంచి శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు మల్లిన నగర్ లోని స్వగృహం వద్దకు చేరుతుంది. ప్రజలు, బంధువులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం శనివారం ఉదయం 11 గంటల వరకు ఉంచి నగరంలోని ఇన్నీస్ పేటలోని రోటరీ కైలాసభూంలో పంచ క్రియలు జరుపుతారు. అనంతలక్ష్మి మృతి వార్త తెలిసి పలువురు నగర ప్రముఖులు , యాదవ సంఘాల పెద్దలు పట్టపగలు వెంకట్రావు ను సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# జిల్లాలో ఈ నెల 22న ఉపాధి హామీ పై గ్రామ సభలు

– డ్వామా పిడి ఎమ్ నాగ మహేశ్వర రావు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 21** జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈ నెల 22వ తేదీన ఉపాధి హామీ పథకం పై గ్రామ సభలు నిర్వహించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. నాగ మహేశ్వర రావు శుక్రవారం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు పారదర్శకతను చేరువ చేయడం, సేవలను గ్రామ స్థాయిలోనే అందుబాటులోకి తేవడం ఈ గ్రామ సభల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పంచాయతీరాజ్ , గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన సేవలను ప్రజల ముందుకు తీసుకువచ్చేందుకు ఈ గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామ సభల్లో కొత్త జాబ్ కార్డు దరఖా స్తులను స్వీకరించి మంజూరు చేయాలని, ఇటీవల ఈ%-%కెవైసీ సమస్యల కారణంగా రద్దైన లేదా తొలగించిన జాబ్ కార్డులను మళ్లీ పరిశీలించి అర్హులైన వారికి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధి శ్రామికులు , గ్రామ ప్రజలు ఈ గ్రామ సభల్లో పాల్గొని, తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు.

# పుస్తక పఠనానికి ప్రాధాన్యత ఇవ్వండి: ఆర్డీవో శ్రీకర్





**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు21:**పుస్తకాలను ఇష్టంతో చదవడం వల్ల జ్ఞానం, మనోవికాసం పెరుగుతాయని,అందుకే ప్రతి విద్యార్థి పుస్తక పఠనాన్నిఅలవాటు చేసుకోవాలని కొత్తపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ పి. శ్రీకర్ సూచించారు. కొత్తపేట శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభను గ్రంథ పాలకురాలు కుంచే సునీత ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో శ్రీకర్ మాట్లాడుతూ టీవీ,సెల్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించి పుస్తకాలకు సమయం కేటాయించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.తన చిన్ననాటి అనుభవాలను గుర్తుచేసుకుంటూ,ఆటలతో పాటు తల్లి సూచన ప్రకారం'బారిష్టర్ పార్వతీశం'పుస్తకం చదివినట్లు,ఆ పుస్తకం తనలో మంచి ఆలోచనలను పెంపొందించిందని చెప్పారు.గ్రంథ పఠనం విద్యార్థులలో విజ్ఞానం,ఆలోచనా శక్తిని పెంచుతుందనీ,అందుకే పఠనానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో చిత్రలేఖనం, వ్యాసరచన, పాటల పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. అనంతరం గ్రంథ పాలకురాలు సునీత, రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎస్. వీరన్న, జాయింట్ సెక్రటరీ కూచి మంచి సుధాకర్, రిటైర్డ్ లైబ్రేరియన్ చామకూర నాగేశ్వరరావు తదితరులు ఆర్డీవో శ్రీకర్‌ను దుస్సాలు,పూలమాలలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట తహసీల్దార్ వై. రాంబాబు,వీఆర్వోలు వీరేంద్ర,ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం,కె. శ్రీనివాస్,కుసుమ అనూష, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కాలేజీ హాస్టల్ విద్యార్థుల ను వేధిస్తున్న వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 21:**స్థానిక ఆర్ట్స్ కళాశాలలో ఉన్న ఎస్ సి కాలేజీ బాయ్స్ హాస్టల్ నె%శీ%:1 విద్యార్థులకు సరియైన భోజనం పెట్టలేదని , కాలేజీ కు వెళ్లే సమయానికి బ్రేక్ ఫాస్ట్ పెట్టలేదని అడిగినందుకు విద్యార్థులను వేదిస్తున్న వార్డెన్ కె ప్రభావతి విద్యార్థులను వేదిస్తున్నరని బి.ఎస్.పి జిల్లా ప్రెసిడెంట్ పట్నాల విజయ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ నక్కా వెంకటరత్నం రాజు ఆరోపించారు.

అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్, జిల్లా సోషల్ వెల్ఫేర్ హాస్టల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని నగర బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు.

శుక్రవారం స్థానిక బహుజన పార్టీ కార్యాలయం లో జరిగిన సమావేశంలో నాయకులు డిమాండ్ చేసారు. గత రెండు మూడు నెలలనుండి స్థానిక కాలేజీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ కె. ప్రభావతి విద్యార్థులకు సరియైన భోజనం పెట్టకుండా ఇబ్బంది పెడుతుంద ని, విద్యార్థులు అడిగితే వారిపై పోలీస్ స్టేషన్లో కేసులు పెడుతున్నారని విమర్శించారు. దళిత విద్యార్థులని చూడకుండా విద్యార్థులను వేదిస్తున్నారని పై అధికారుల వద్ద కు న్యాయం చేస్తారని వెళితే హాస్టల్ వార్డెన్లను ఆఫీస్ కి పిలిపించి బెదిరించి భయభ్రాంతులకు గురించేస్తున్నారని ఆరోపించారు. దళిత విద్యార్థులకు రక్షణ కరువైందని వాపుతున్నారు. పోలీస్ స్టేషన్ కు పిలిచి వార్డెన్ కి సరియైన భోజన సదుపాయాలు కల్పించాలని సూచన చేసిన రోజు నుండి ఇంకా వేధింపులు ఎక్కువైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 17న పై విషయాన్నీ కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ కి పిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ వేధింపులపై విచారణ జరిపించి సదరు వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ అర్బన్ ఇంచార్జ్ ఇసుకపట్ల రాంబాబు కలక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ విచారణ లో విద్యార్థులను బెదిరించకుండా ఉండేందుకు తమను కూడా విచారణలో భాగం చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో బి.ఎస్.పి జిల్లా ప్రెసిడెంట్ పట్నాల విజయ్ కుమార్, జిల్లా కోఆర్డినేటర్ నక్కా వెంకటరత్నం రాజు, కొల్లాటి అబ్బులు, కొండపల్లి సూరిబాబు, కొనాల లాజర్, మోర్త మోహన్ కృష్ణ, మోర్త రామ్ మోహన్, కొత్తపల్లి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# యాంటీబయోటిక్స్ అతి వాడకం ప్రమాదకరం






**రాజమహేంద్రవరం, పెన్ పవర్ నవంబర్21** : యాంటీమైక్రోబియల్ రెసిస్టన్స్ అవగాహన వారోత్సవాలు శుక్రవారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కాలేజీలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈనెల నుంచి 24 వరకు జరుగుతున్న "ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ అవేర్‌నెస్ వారం" సందర్భంగా, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ (జీఎంసీ), లో వైద్య విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా కె. శివ ప్రసాద తెలియ చేశారు. దీనిపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు డిబేట్ పోటీలు, పోస్టర్ ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. మెడిసిన్ 2వ సంవత్సరం విద్యార్థి కె. ప్రియతమ్, ఏ ఎం ఆర్ పై ప్రభావవంతమైన పోస్టర్ రూపొం దించారు. తదుపరి దేవ్ ఆదిత్య థోమర్, మెడిసిన్ 3వ సంవత్సరం - డిబేట్ పోటీలో యాంటీబయోటిక్స్ విశ్లేషణాత్మక ప్రదర్శన ఇచ్చారు. పోటీల్లో పై సమాజం ఎందుకు స్పందించాలి అనే అంశంపై పోటీదారులు శాస్త్రీయంగా తమ అభిప్రాయాలు వ్యక్తం చేసి, ప్రజల్లో అవగాహన పెంపు అవసరాన్ని నొక్కిచెప్పారు. ప్రజా బాధ్యతగా వ్యవహరించి, యాంటీబయోటిక్స్‌ను అవసరం ఉన్నప్పుడే వాడాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈనెల 21న ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో నిపుణులు పేర్కొన్నారు. మైక్రోబయాలజీ విభాగం అధిపతి డా. యం. భారతీ యాంటీ మైక్రోబియల్ స్టీవార్డ్‌షిప్ ప్రాముఖ్యతను వివరించారు. యాంటీ బయోటిక్స్‌ను తప్పుగా, అధికంగా వాడటం మానవాళి ఆరోగ్యానికి పెను ముప్పని హెచ్చరించారు. కమ్యూనిటీ మెడిసిన్ అధిపతి డా. బి. శ్రీనివాస్ నాయక్ విచ్చలవిడిగా యాంటీబయోటిక్ వాడకాన్ని తగ్గించకపోతే భవిష్యత్ తరాలు తీవ్రమైన ప్రమాదాలను ఎదుర్కొంటాయని తెలిపారు. అసోసియేట్ ప్రొఫెసర్ డా. వి.వి. దుర్గాప్రసాద్, మానవులు మాత్రమే కాదు, పెంపుడు జంతువులకు కూడా అనవసర యాంటీబయోటిక్స్ ఇవ్వడం నివారించాలన్నారు. పర్యావరణ సమతౌల్యం కాపాడగలమని చెప్పారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సి. హెచ్. ఉదయ్ కుమార్, డా. పి. సుశీల, డా. ఆనంద్ సత్యతేజ్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## స్టూడెంట్ ఎమ్మెల్యేగా లోకేష్ - అభినందించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 21:** రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో ఈ నెల 26న జరగనున్న విద్యార్థుల మాక్ అసెంబ్లీకి అలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థి అనసూరి లోకేష్ కుమార్ స్టూడెంట్ ఎమ్మెల్యేగా ఎంపికయ్యాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో లోకేష్‌ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దుశ్శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రేరణతో విద్యార్థులకు లభిస్తున్న ఈ అవకాశం ఎంతో విలువైనదని, ప్రతిభావంతులకు మాత్రమే దక్కే గుర్తింపని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని లోకేష్ కుమార్ కు సూచించారు.
కొత్తపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించనున్న లోకేష్‌కు ఎమ్మెల్యే సత్యానందరావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## అంగన్వాడీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు21:** అంగన్వాడీ కార్యకర్తల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో 20మంది అంగన్వాడీ కార్యకర్తలకు టీచర్లుగా అప్గ్రేడ్ చేసిన నియామక పత్రాలను ఆయన శుక్రవారం అందజేశారు.
మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా అప్‌గ్రేడ్ చేస్తూ, కార్యకర్తల జీతాలను రూ.7,000 నుంచి రూ.11,500కి పెంచినందుకు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో 20 మందికి అవకాశం లభించిందని, మరో నలుగురు సర్టిఫికెట్ వెరిఫికేషన్ అనంతరం టీచర్లుగా అప్‌గ్రేడ్ అవుతారని చెప్పారు. కొత్తపేట మండలంలో 10 మంది, రావులపాలెం మండలంలో 8 మంది, ఆత్రేయపురం మండలంలో ఇద్దరికి అంగన్వాడీ కార్యకర్తలు టీచర్లుగా పదోన్నతి పొందారని వివరించారు. చిన్నారులకు ఎంతోకాలం సేవ అందించిన వీరికి ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపుకు తాము సంతోషిస్తున్నామని అన్నారు.
అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ కేంద్రాల భవనాలను త్వరితగతిన పూర్తి చేసే చర్యలు చేపట్టామని చెప్పారు. స్కూళ్లలో ఖాళీ భవనాలు ఉంటే వాటిని అంగన్వాడీ కేంద్రాలుగా మార్చేందుకు ఐసీడీఎస్ సూచిస్తే మరమ్మతులు చేసి అందజేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## కళ్లాలుగా మారిన ప్రధాన రోడ్లు



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 21:** మండలంలోని రాజమహేంద్రవరం వెళ్లే రహదారి వ్యవసాయ కళ్లాలుగా మారడంతో ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లుకు గురవుతున్నారు. ప్రస్తుతం వరి పంట చేలు కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. వాహనాలు తిరిగే రోడ్లపై వడ్లు ఆరబోయడం వల్లతరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అంతేకాకుండా వడ్ల కుప్పలు రోడ్లపై ఆరబోయడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో పాటు ఇక్కట్లుకు గురవుతూ ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. రోడ్లపై వడ్ల కుప్పలు వేయడంతో వాహన చోదకులు జారిపడి ప్రమాదానికి గురవుతున్నారు. ఇనగంటి వారి పేట, కాటవరం, ముగ్గళ్ళ , గ్రామాల్లో అధికంగా జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్లపై వడ్ల కుప్పలు వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు పలువురు కోరుతున్నారు.

## అర్హులందరికీ ఇళ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కమిషనర్ రాహుల్ మీనా
**409 మంది లబ్ధిదారులకు గృహ రుణ పత్రాల పంపిణీ**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 21** :పేదలందరికీ సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కమిషనర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. శుక్రవారం ఆనం కళా కేంద్రం లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) - 2.0 కింద 409 మంది లబ్ధిదారులకు రూ. 10.22 కోట్ల విలువైన గృహ రుణ మంజూరు పత్రాలను వారు పంపిణీ చేశారు. నగర కమిషనర్ రాహుల్ మీనా సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో నగరంలో రూ.15 కోట్ల వ్యయంతో 3,097 ఇళ్లను నిర్మించి పేదలకు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి నుంచి ఇచ్చిన దాఖలాలు లేవని.. కూటమి ప్రభుత్వం రూ. 2.50 లక్షల సాయాన్ని అందజేస్తున్నట్లు వివరించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర వాటాగా రూ. లక్ష సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు ఉచిత ఇసుక పథకం కింద ఒక్కో ఇంటికి సుమారు 20 టన్నుల ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. సదరం స్లాట్ బుకింగ్ ఓపెన్ అయిందని,అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకుంటే జనవరి మాసంలో కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, పేదలందరికీ సొంత ఇల్లు ఉండాలనేది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కల అని పేర్కొన్నారు. రాష్ట్రానికి మరో 5 లక్షల నూతన ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. కమిషనర్ రాహూల్ మీనా మాట్లాడుతూ పీఎంఏవై %-% 2.0 ద్వారా ప్రభుత్వం అర్బన్ ఏరియాలలో రూ. 2.50 లక్షల సాయాన్ని అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ. 1.50 లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర వాటాగా రూ. లక్ష సాయాన్ని అందిస్తున్నట్లు వివరించారు. వీటితో పాటు ఎస్సీ, బీసీ వర్గాలకు అదనంగా రూ. 50 వేలు., ఎస్టీలకు రూ. 75 వేలు., పీవీజీటీలకు రూ. లక్ష అదనంగా ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డైరక్టర్ దాసరి ప్రియ సౌజన్య, పీడీ(హౌసింగ్) బుజ్జి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ యానాపు యేసు, అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్,ఈఈ(ఇంజనీరింగ్) అలీ, ఈఈ(హౌసింగ్) రాజ్ కుమార్, ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వై రామవరం లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం



**వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 21 :** మండల కేంద్రమైన వైరామవరంలో శుక్రవారం ఉదయం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.
గ్రామాల పరిశుభ్రతలో భాగంగా మండల కేంద్రంలో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. మండలంలోఉన్న పంచాయతీలలో పనిచేస్తున్న క్లాప్ మిత్రలు, గ్రీన్ గార్డ్స్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, వార్డ్ మెంబర్లు, వివో ప్రెసిడెంట్,ఎస్ హెచ్ జి లీడర్స్, డిప్యూటీ ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, పేకట్టి ఎం రాజ్ కుమార్, సామర్లకోట నుండి ఈటిసి ఉద్యోగులు పాల్గొన్నారని తెలిపారు.

## వైయస్ జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని శబరిమలలో పూజలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 21**: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ వచ్చే ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో రూరల్ నియోజకవర్గం వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేద ప్రజల కష్టాలు తీరాలంటే రాబోయే రోజుల్లో జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ, సీనియర్ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి(పార్లమెంట్) ప్రముఖ న్యాయవాది గొందేసి శ్రీనివాసులు రెడ్డి సహకారంతో శబరిమల యాత్ర చేసినట్లు ఆంధ్రప్రదేశ్ కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైసీపీ ట్రేడ్ యూనియన్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ముద్దాల తిరుపతిరావు (అను) తెలియజేశారు. శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాబోయే రోజుల్లో జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే పేదల కష్టాలు తీరుతాయని, ప్రతి పేదవాడు ఉన్నతంగా చదువుకోవాలన్న, పేదల సంక్షేమం కోసం జగన్ ముఖ్య మంత్రి కావాలని అయ్యప్ప స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజమండ్రి రూరల్ ఇంచార్జ్ మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ నాయకత్వంలో పనిచేయడం ఆనాటి జక్కంపూడి రామ్మోహన్ రావు నాయకత్వంలో పనిచేసినట్లుగా ఉందని ముద్దల అను తెలిపారు. చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ నియోజవర్గంలో పార్టీ కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా పనిచేస్తున్నారన్నారు. జగన్ నాయకత్వంలో రాజమండ్రి రూరల్ లో వచ్చే సారి విజయ పతాకం ఎగరవే స్తామని ముద్దాల విశ్వాసం వ్యక్తం చేశారు.

## యర్రవరం గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం.




**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 21:** మండల పరిధి
యర్రవరం గ్రామంలో సర్పంచ్ బీసెట్టి అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి, డిప్యూటీ ఎంపీడీఓ రామరాజు వర్మ,ఆధ్వర్యంలో శుక్రవారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ కార్యక్రమం లో భాగంగా తీమ్5- క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం లో భాగంగా గ్రామంలో అభయాంజనేయ స్వామి గుడి వద్ద, పంచాయతీ కార్యాలయం వద్ద, గ్రామంలో పలు వీధుల్లో గ్రీన్ అండ్ గ్రీన్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, ఎంపీడీవో రవికుమార్ వర్మ ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు,క్లాప్ మిత్రాలు, వి ఓ లు పలువురు నాయకులు ముందుగా వందేమాతర గీతం ఆలపించారు. అనంతరం మండల వ్యాప్తంగా వచ్చిన గ్రీన్ అంబాసిడర్ లతో
గ్రామంలో పలు ప్రాంతాలలో జీరో వెస్ట్ సేకరణ కార్యక్రమం చేపట్టారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద ఎంపీడీఓ ,డిప్యూటీ ఎంపీడీఓ ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఏలేశ్వరం వెలుగు కార్యాలయంలో గ్రీన్ అంబాసిడర్ (పారిశుధ్య కార్మికులు) కు శిక్షణా తరగతులకు నిర్వహించనున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బస్సా. ప్రసాద్,మైరాల కనకారావు, గంగిరెడ్ల మణికంత, బండారు సూరిబాబు ,పంచాయతీ అభివృద్ధి అధికారులు, ఆర్ వీరబాబు, వివోలు పారిశుధ్య కార్మికులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దెందులూరు నియోజకవర్గంలో వెల్లువెత్తిన స్వచ్ఛత స్ఫూర్తి





**ఏలూరు నవంబర్ 21 పెన్ పవర్ :** దెందులూరు నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో శుక్రవారం పలు గ్రామాలలో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో క్లీన్–గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి,ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వీ, బిజెపి జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ జిల్లా పంచాయతీ అధికారి అనురాధ సహా పలువురు ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు వివిధ శాఖల అధికారులుసిబ్బంది పాల్గొన్నారు.పెదవేగి మండలం దుగ్గిరాల, పెదపాడు మండలం వట్లూరు, దెందులూరు మండలం దెందులూరు, ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామాల్లో ఉత్సాహంగా సాగిన క్లీన్ %డ% గ్రీన్ విలేజ్ కార్యక్రమం నిర్వహించారు స్వయంగా వీధులను శుభ్రం చేస్తూ, మొక్కలు నాటుతూ, పారిశుధ్య కార్మికులను సత్కరిస్తూ, ప్రజలకు పారిశుధ్యం పై అవగాహన కల్పిస్తూ గ్రామాల్లో స్వచ్ఛత స్ఫూర్తిని ప్రజల్లో నింపారు.

**పెదపాడు మండలంలో**

వట్లూరులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో రూ.30 లక్షల రూపాయల స్వచ భారత్ నిధులతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ (40 బాలికల టాయిలెట్స్) ను ప్రారంభోత్స వం చేశారు. దెందులూరులో వేస్ట్ మేనేజ్మెంట్ కోసం అవసరమైన షెడ్స్ నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు.

కొబ్బరి వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణకు మరో షెడ్ ఏర్పాటుకు చర్యలు – గత టిడిపి వైసిపి ప్రభుత్వ హయాంలో ఏలూరు మార్కెట్ యార్డ్ లో నిరుపయోగంగా మారిన 80 కెనటిక్ వాహనాలను స్వచ్ఛంద కార్పొరేషన్ పట్టాభితో కలిసి ఎమ్మెల్యే ప్రభాకర్ పరిశీలించారు. గ్రామాల్లో చెత్త సేకరణ తరలింపుకు ఉపయోగించే యంత్రాలను మరమ్మత్తులు చేసి తిరిగి వినియోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలని స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ ను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని వీధులను శుభ్రం చేయడం, చెత్తను ఏరివేయడం, మొక్కలు నాటడం, వేస్ట్ మేనేజ్మెంట్ పై ప్రజలకు అవగాహన కల్పించారు.పారిశుధ్య కార్మికులను సత్కరించడం, స్వచ్ఛతపై ర్యాలీలు నిర్వహిస్తూ, గ్రామస్తులకు కార్యక్రమం ఆవశ్యకతను వివరించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను భూమిలో కలవకుండా చెత్త సేకరించే అంశాలపై , గ్రామాలను శుభ్రత పరిశుభ్రత గా ఉంచడంతోపాటు మరింత పచ్చదనంగా ఉంచే అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, దుగ్గిరాల పంచాయతీ కార్యదర్శి రాజా సాయి కృష్ణ, దుగ్గిరాల పంచాయతీ సర్పంచ్ గుంజా క్రీస్తు మణి మధు బాబు, ఉపసర్పంచ్ చింతమనేని శివగోపాల్, ఆయా గ్రామాల కార్యదర్శులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ వినియోగదారులకు సూచన

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 21.**

తాడేపల్లిగూడెం పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో లైన్‌ల మరమ్మత్తు పనుల నిమిత్తం శనివారం (22–11–2025) రోజున విద్యుత్ సరఫరా నిలిపివేయబడనున్నట్లు తాడేపల్లిగూడెం ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తెలిపారు.

33/11 కె.వి హౌసింగ్ బోర్డు సబ్‌స్టేషన్ పరిధిలోని గణేష్‌నగర్ ఫీడర్, పాతూరు సబ్ స్టేషన్ పరిధిలోని మహాలక్ష్మీ నగర్ ఫీడర్ కు సంబంధించిన క్రింది ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయబడును:

గణేష్ నగర్ ఏరియా
గాంధీ బొమ్మ సెంటర్
కొండాలమ్మ గుడి ఏరియా
వానపల్లిగూడెం
మిలిటరీ కాలనీ
గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా
గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఏరియా
మహాలక్ష్మీ నగర్
సత్యవతి నగర్
టిటిడి కళ్యాణమండపం రోడ్
సత్యవతి నగర్ %ూచీ% కాలనీ
గుణం ఫంక్షన్ హాల్ ఏరియా

ఈ ప్రాంతాల్లో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ నిలిపివేయబడుతుంది.

అదే విధంగా హౌసింగ్ బోర్డు సబ్‌స్టేషన్ పరిధిలోని %జఔజ% ఫీడర్ కు సంబంధించిన క్రింది ప్రాంతాల్లో:

నల్లజర్ల రోడ్ ఏరియా
టీచర్స్ అపార్ట్మెంట్ ఏరియా

ఈ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.

లైన్‌ల మరమ్మత్తుల పనుల నిమిత్తం తాత్కాలికంగా విద్యుత్ నిలిపివేస్తున్నామని, పట్టణ వినియోగదారులు సహకరించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అభ్యర్థించారు.

# ప్రతి మంగళవారం జనవాణి కార్యక్రమం -ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, నవంబర్ 21:** నియోజకవర్గంలోని ఏడు మండల కేంద్రాలలో ప్రతి మంగళవారం జనవాని కార్యక్రమం నిర్వహించనున్నట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. శుక్రవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలు ప్రత్యక్షంగా వినేందుకు వెంటనే స్పందించి విధంగా జనవాణి కార్యక్రమాన్ని ప్రతి మండల కేంద్రంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు సంబంధించి చిన్న పెద్ద ఎలాంటి సమస్య లేదా ఫిర్యాదు అయిన కూడా ఈ కార్యక్రమంలో స్వేచ్ఛగా ఇవ్వవచ్చని అన్నారు. కనుక నియోజకవర్గంలోని %ష్ట్ర%ప్రజలంద రూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను నేరుగా తెలియజేయాలని ఎమ్మెల్యే బాలరాజు కోరారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నియోజకవర్గంలోని ఇప్పటివరకు 4 కోట్ల 90 లక్షల రూపాయలు చెక్కులను బాధితులకు అందజేయడం జరిగిందని తెలిపారు. పేదలకు వైద్యం సహాయం కొరకు సీఎంఆర్ఎఫ్ అండగా ఉంటుందని తెలిపారు .కనుక అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బాలరాజు సూచించారు.

# స్టార్టప్‌ల నుంచి పరిశ్రమల దిశగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కృషి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 21:**స్థానిక రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కార్యకలాపాలను నోడల్ అధికారి వై మేఘా స్వరూప్ తో కలిసి జిల్లా కలెక్టర్ కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, స్టార్టప్ ప్రారంభ దశలో ఉన్న పలు ఉత్పత్తులు, ఇన్నోవేషన్ నమూనాలను పరిశీ లించారు. పరిశ్రమలకు, యువ స్టార్టప్‌లకు బలమైన వేదికగా మారాలని ఆమె స్పష్టం చేశారు. కడియం నర్సరీ పూల వ్యర్థాల ను సమర్ధవంతంగా 100 శాతం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బయో గ్యాస్ ఉత్పాదకత సాకారం అయ్యేలా ఆర్ ఎమ్ సి కమిషనర్ తో కలిసి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ప్రతినిధులను కోరారు. కలెక్టర్ కీర్తి చేకూరి బోర్డు ఆఫ్ డైరెక్టర్లు తో కలిసి నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్ లో, "రిసెర్చ్ టు మార్కెట్" మోడల్‌ను అమలు చేయడానికి సంబంధించి విద్యాసంస్థల భాగస్వామ్యం కీలకం అని పేర్కొన్నారు. , జేఎన్టీయూ కాకినాడ, నన్నయ్య యూనివర్శిటీ వంటి సంస్థల మద్దతుతో ఇంక్యుబేషన్, శిక్షణ, మెంటరింగ్ కార్యక్రమాలను బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. జిల్లా లో నమోదు చేసుకున్న 199 స్టార్టప్‌లలో సుమారు 100 సంస్థలు సఫలీకృతం కావడం అభివృద్ధి అని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

అసంఘటిత రంగాలను నిర్వహిత రంగాలుగా మార్చడం, హార్టికల్చర్ ఆక్వా, అగ్రి ప్రాసెసింగ్ రంగాల్లో విలువ జోడింపును పెంచడం, ఫైనాన్స్ – మార్కెట్ – టెక్నాలజీ అనుసంధానం కల్పించడం వేగవంతం చేయాలని ఆదేశించారు. పరిశ్రమల పబ్లిక్–ప్రైవేట్ భాగస్వామ్య మోడల్‌ను జిల్లా అమలు చేస్తుందని అన్నారు. ప్రతి రంగానికి ప్రత్యేక ఆక్సిలరేషన్ ప్రోగ్రామ్‌లు, స్టార్టప్ మెంటరింగ్, మార్కెట్ లింకేజెస్, రిసెర్చ్ అనుసంధానం, ఫైనాన్స్ కనెక్టివిటీ వంటి అంశాలను సమగ్రంగా అమలు చేస్తామని జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తెలిపారు. స్థానిక యువత, పారిశ్రామికవేత్తలు రతన్ టాటా ఇన్నోవేషన్ కార్యకలాపాలను వినియోగించుకోవాలని కోరారు.

గ్రీన్ కో సంస్థ తరఫున వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్న పి. రాంబాబు రతన్ టాటాలో నూతన పరిశ్రమలు, స్టార్టప్‌లు ఏర్పడేందుకు పరిపూర్ణ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. స్థానికులు ఆర్ టి ఐ హెచ్ సంస్థ తరఫున పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గ్రీన్ కో కు ఇంక్యుబేషన్ స్థాపనకు కూడా సిద్ధంగా ఉన్నామని వెల్లడించారు. జిల్లా పరిశ్రమల అధికారి వానిధర్ రామన్, జిల్లా పరిశ్రమల ప్రమోషన్ అధికారి టి.వి. సూర్యప్రకాశ్, రతన్ టాటా నోడల్ టీమ్ సభ్యులు, విద్యాసంస్థల ప్రతినిధులు కలిసి, లో నమోదు చేసిన 199 స్టార్టప్‌ల పురోగతిని వివరించారు. ఎన్ ఐ టి ఆదిత్య యూనివర్శిటీ, నన్నయ్య యూనివర్శిటీ తదితర సంస్థలు ఇన్నోవేషన్, స్కిల్ డెవలప్మెంట్, ఇంక్యుబేషన్ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడానికి సిద్ధమని పేర్కొన్నారు. త్వరలో ఒప్పందాలు కుదుర్చు కునేందుకు సమన్వయం కొనసాగు తుందన్నారు.

# మాక్ అసెంబ్లీకి ఎంపికైన కాజులూరు విద్యార్థిని సహస్ర




**కాజులూరు, పెన్ పవర్,నవంబర్ 21:**రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26న అమరావతిలో జరగనున్న మాక్ అసెంబ్లీ కార్యక్రమానికి రామచంద్రాపురం నియోజకవర్గాన్ని ప్రాతినిధ్యం వహించే విద్యార్థిగా కాజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని యాళ్ల సహస్ర ఎంపికైంది. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనం, శాసనసభ పద్ధతులు పాఠశాల విద్యార్థులకు పరిచయం చేయడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గం నుండి ఒక ప్రతిభావంతుడైన విద్యార్థిని ఎంపిక చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. సహపాఠ్య కార్యక్రమాలు,విద్యాభి వృద్ధి,వ్యక్తీకరణ నైపుణ్యాలు వంటి అంశాలలో ముందుండడంతో సహస్ర ఎంపిక కావడం నియోజకవర్గానికి గర్వకారణమని ఆయన అన్నారు. నవంబర్ 26న జరిగే కార్యక్రమంలో సహస్ర శాసనసభ్యురాలిగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలు, పౌర హక్కులు, రాజ్యాంగ విధానాలు,శాసనసభ కార్యకలాపాలపై మాట్లాడే అవకాశం లభించడం ఎంతో గొప్ప విషయం అని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ పెంటపాటి పద్దరాజు, మండల విద్యా శాఖాధికారులు ఎస్. డేవిడ్, పి. జాన్, ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి, పాఠశాల విద్యాదాత అన్యం శ్రీ రామచంద్రమూర్తి, స్టాఫ్ సెక్రటరీ కె.హరినాథ్, ఉపాధ్యాయు లు కె. సత్య ప్రసాద్, లక్ష్మీ కామేశ్వరి,గుత్తుల విజయలక్ష్మి,బుజ్జిబాబు,సుబ్రహ్మణ్యం తదితరులు సహస్రను అభినందించారు.

# బొంతు వారి ఫ్యామిలీ వన సమారాధన కార్యక్రమం



**జీలుగుమిల్లి, పెన్ పవర్, నవంబర్ 21 :** జీలుగుమిల్లి మండల కేంద్రంలో శుక్రవారం పామాయిల్ తోటలో బొంతు వారి కుటుంబ సభ్యులందరూ వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులందరూ ఒకరు నొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఎంతో సంతోషంగా గడిపారు. డీజే పాటలతో పిల్లలు, పెద్దలు ఎంతో ఉల్లాసంగా ఆనందంగా ఉన్నారు. బొంతు కుటుంబ సభ్యులందరూ ఒకే చోట కలుసుకోవడం ఆనందంగా ఉందని ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం అందరూ కలిసి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు .ప్రతి యాట బొంతు వారు వనసమరాదన కార్యక్రమం జరుపుకోవడం ఆనవాయితీగా జరుగుతుంది.

# కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి : ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 21.**కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలంటే ప్రజల పట్ల సేవాభావంతో వైద్యులు పని చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు.

ఆరేళ్ల గ్రామానికి చెందిన చిట్టిమణి నాగరాజు కుమారుడు, దివ్యాంగుడు చిట్టిమణి నరసింహ రాజు కు దివ్యాంగుల పెన్షన్ రూ.15,000 మంజూరవ్వడం లేదంటూ కుటుంబ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దివ్యాంగుని పరిస్థితి తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ మనసులోకి తీసుకుని, వెంటనే డిసిహెచ్ఎస్ సూర్యనారాయణతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఏమాత్రం పని చేయలేని స్థితిలో ఉన్న దివ్యాంగుడికి వైద్య శిబిరంలో తక్కువశాతం వికలాంగతను చూపించడం వలన పెన్షన్ కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. త్వరలో సూపరింటెండెంట్‌తో చర్చించి సమావేశం నిర్వహిస్తామని డిసిహెచ్ఎస్ ఆశ్వాసం ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం కట్టుబడి ఉందని, అధికార యంత్రాంగం ఇదే తీరులో స్పందించాలన్నారు.

# కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కె.శ్రీనివాస్‌కు నూతన బాధ్యతలు



**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 21:** కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేస్తున్న కె. శ్రీనివాస్ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖలో కీలకమైన జీఎస్‌డబ్ల్యూఎస్ (గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ) అదనపు కమిషనర్ పదవికి నియమితు లయ్యారు. ఈ మేరకు రాష్ట్ర మున్సిపల్ శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్ పి. సంపత్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.పరిపాలనలో విశేష అనుభవం కలిగిన శ్రీనివాస్‌ను ఈ ముఖ్య పదవిలో నియమించడంతో జీఎస్‌డబ్ల్యూఎస్ వ్యవస్థలో మరింత పారదర్శకత, సేవల వేగవంతత, సమర్థత పెరుగుతుందని ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు.త్వరలో బాధ్యతలు స్వీకరించనున్న శ్రీనివాస్, శాఖ కార్యకలాపాలను సమగ్రంగా సమీక్షించి ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పాలనను బలోపేతం చేస్తామని తెలిపారు. సేవల నాణ్యత పెంపు, ప్రజా సమస్యల పరిష్కార వేగం, శాఖ సామర్థ్యవృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.జీఎస్‌డబ్ల్యూఎస్ అదనపు కమిషనర్‌గా నియమితులైన కె. శ్రీనివాస్‌కు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది మరియు వివిధ విభాగాలు శు భాకాంక్షలు తెలిపాయి.

# ఎస్‌సి, ఎస్‌టి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 21:**డివిజనల్ ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సమావేశం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో పోలీసు శాఖతో పాటు సంబంధిత సమన్వయ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఆర్‌డిఓ కృష్ణ నాయక్ మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టి సంక్షేమానికి సంబంధించిన అమలులో ఉన్న అన్ని కార్యక్రమాలను సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, అభ్యం తరాలు, ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు.ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలులో నిర్లక్ష్యం లేకుండా కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఎస్పీ భవ్య కిషోర్, వై. శ్రీకాంత్, బి. విద్య , స్థానిక ప్రతినిధులు గొట్టుముక్కల అనంత రామ్ తదితరులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ మత్స్యకార దినోత్సవం: కాకినాడలో 50 వేల పండుగప్పల విడుదల



**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 21:**ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని మత్స్య వనరుల సంరక్షణ, మత్స్యకారుల సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా విశిష్ట కార్యక్రమాన్ని జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ రూరల్ ఫిషింగ్ హార్బర్ జెట్టి నం.1 వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, శాసనమండలి సభ్యులు కర్రీ పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథులుగా పాల్గొని 50 వేల పండుగప్ప చేప పిల్లలను సముద్రంలోకి విడుదల చేశారు. తదుపరి కాకినాడ జగన్నాధపురం ఎస్ఐఎఫ్టీలో నిర్వహించిన సభలో మాట్లాడిన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, కాకినాడలో మొదటిసారిగా తమిళనాడు రాజీవ్ గాంధీ సెంటర్ ఫర్ ఆక్వాకల్చర్ నుంచి చేప పిల్లలను తీసుకువచ్చి సముద్రంలో విడుదల చేయడం సంతోష కరమన్నారు. భవిష్యత్తులో టైగర్ రొయ్యలు, ఫాంపినో చేప పిల్లలు కూడా విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే కాకినాడ ఫిషింగ్ హార్బర్ అభివృద్ధికి రూ. 90 కోట్లు కేంద్రం నుంచి మంజూరు అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ కాకినాడలో 119 కిలోమీటర్ల తీరం ఉండగా 51 తీర గ్రామాలు మత్స్యకార కులాలకు జీవనాధారం అవుతున్నాయని వివరించారు.ఫిషింగ్ హార్బర్ ఆధునికరణకు అవసరమైన బేతమెట్రిక్ సర్వేను త్వరితగతిన పూర్తి చేసి కేంద్ర నిధులు పొందేందుకు నివేదిక పంపుతున్నట్లు తెలిపారు. సీ.ఆర్.సీ. ఎఫ్.వి పథకం కింద కూనపాపేట గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా ఎంపిక చేశారని చెప్పారు.ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని,గత మొంథా తుఫాను సమయంలో మత్స్యకారులు చూపిన సహకారం ప్రశంసనీయమని అన్నారు. కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1996లో మత్స్యకారులకు వచ్చిన విపత్తు తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ చర్యలను గుర్తు చేస్తూ, వేట నిషేధ భృతి, మార్కెట్ల ఆధునికీకరణ, జీఎస్టీ తగ్గింపు వంటి చర్యల వల్ల మత్స్యకారులకు ఉపశమనం కలిగిందన్నారు.ఎమ్మెల్సీ రాజశేఖరం మాట్లాడుతూ మత్స్య కారులకు ట్రాన్స్‌పాండర్లు ఉచితంగా అందజేయడం, సముద్రంలో వారి భద్రతకు కీలక ఆస్తి అవుతుందని అన్నారు.ఈ సందర్భంగా మత్స్యకార రంగంలో విశేష పని చేసిన మత్స్య కారులు, ఆక్వా రైతులు,బోటు యజమానులు,సొసైటీలు, అధికారులు మరియు ఫీడ్ పరిశ్రమ ప్రతినిధులను సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా, మండల మత్స్యశాఖ అధికారులు, మత్స్య సహకార సంఘాల ప్రతినిధులు, ఆక్వా రైతులు,బోటు యజమానులు పాల్గొన్నారు.

## వుడయార్ శిల్పాశ్రమంలో కార్తీక వన కళారాధన - కళాకారుల సత్కారంతో వేడుక వైభవంగా





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 21.**తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డులోని వుడయార్ శిల్పాశ్రమంలో గురువారం నిర్వహించిన కార్తీక వన కళారాధన కార్యక్రమం కళారసికులను అలరించింది. సంస్కృతి, సాంప్రదాయాల నడుమ 100 మంది కళాకారులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో కార్యక్రమాన్ని కళామయంగా మార్చారు.
అంతర్జాతీయ మహిళా శిల్పి, శిల్పాశ్రమం ఫౌండర్ శ్రీమతి దేవికా రాణి వుడయార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా 25 మంది మహిళా కళాకారులను సన్మానించారు. కళా సేవతో పాటు పేదలకు విద్య, వైద్య రంగాల్లో సేవ చేస్తూ గత 25 సంవత్సరాలుగా శిల్పాశ్రమం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తోందని దేవికా రాణి వుడయార్ తెలిపారు.
కార్యక్రమంలో కిలాడి ప్రసాద్, %ఖ.ఖ%.రాజు, నాట్యాచార్య తగరంపూడి మురళీకృష్ణ, %వీ=% ప్రసాద్, ఏలూరి జగదీష్, మాస బాబురావు, ఎస్కే కాసిమ్, పొన్నాడ ప్రకాష్, సిరా కొండలరావు, %జ౧%. వంశీకృష్ణ, శ్రీమతి లక్ష్మి, తణుకు కళాకారుడు రమణ తదితరులు పాల్గొన్నారు.
బోనం వెంకటలక్ష్మి బృందం లలిత పారాయణంతో కార్యక్రమాన్ని ఆరంభించగా, అనంతరం కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలతో శిల్పాశ్రమం కళామయ వాతావరణంగా మారిందని నిర్వాహకులు తెలిపారు.

## ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఎమ్మెల్యే కి వినతి పత్రం



**జీలుగుమిల్లి, పెన్ పవర్, నవంబర్ 21 :** ఏజెన్సీలోని ఆరోగ్య శాఖలో ఖాళీలను గిరిజనులకు కేటాయించాలని ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శుక్రవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కోరి వినతిపత్రం అందజేశారు .కె ఆర్ పురం ఐటీడీఏ పరిధిలో అర్హులైన గిరిజనులకు ఆరోగ్య శాఖలో పదోన్నతులు కల్పించాలని కోరారు .ఏజెన్సీలో పీహెచ్ లో ఉన్న ఖాళీలను గిరిజనులతో భర్తీ చేయాలని కోరారు. సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు. దీనిపై ఎమ్మెల్యే బాలరాజు ఉన్నతాధికారులకు తెలియజేసి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఏలూరు జిల్లా ప్రెసిడెంట్ సున్నం శ్రీరాములు దొర, వైస్ ప్రెసిడెంట్ తెల్లం పోచమ్మ, ప్రధాన కార్యదర్శి వెట్టి వెంకటేశ్వరరావు, జిలుగుమిల్లి మండలం అధ్యక్షులు కురం ప్రసాదు ,మెంబర్ కే రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతవర్ష జన్మదిన వేడుకల్లో బాలబాలికల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 21.**భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శత వర్ష జన్మదిన వేడుకల లో భాగంగా తాడేపల్లిగూడెం %ఱూ% చెరువు వద్ద గల శ్రీ సత్యసాయి సేవా సమితి లో గురువారం మూడవ రోజు కార్యక్రమాలు భక్తి, ఆధ్యాత్మిక శోభల మధ్య సాగాయి.బ్రహ్మశ్రీ గాదె శ్రీరామచంద్ర మూర్తి బ్రహ్మత్వంలో శ్రీ సత్యసాయి గాయత్రి హోమం నిర్వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలలో భాగమయ్యారు.వేడి నిర్వహకులు మాట్లాడుతూ, ఈ నెల 23వ తేదీన స్వామి వారి జన్మదినోత్సవం సందర్భంగా జరిగే మహా నారాయణ సేవను స్థానిక శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభిస్తారని తెలిపారు.
సాయంత్రం సత్యసాయి విద్యాలయానికి చెందిన బాలబాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, భజనలు, నృత్య ప్రదర్శనలు, భక్తి గీతాలు భక్తులను అలరించాయి. స్వామి స్ఫూర్తితో విద్యార్థులు చూపిన ప్రతిభకు ప్రేక్షకులు అభినందనలు తెలిపారు.
కార్యక్రమంలో ఆకుల సవీన్ బాబా, తోట తిరుపతి రాయుడు, సూర్యచంద్రరావు, మల్లిఖార్జునరావు, శోభనాద్రి రావు, అడ్డాల రాంబాబు, రమేష్, సంగీత విజయ సాయి, తోట రాధికారాణి, కొండలక్ష్మీ, రమాదేవి, మీరాకుమారి, శ్రీలక్ష్మీ, ఆలపాటి లక్ష్మీకుమారి, ధనలక్ష్మీ, రామలక్ష్మీ, వెంకటరమణ, వరలక్ష్మీ, బలుసులమ్మ, తులసి, రత్నం, లవకుమారి తదితరులు పాల్గొన్నారు.భక్తుల హాజరుతో ప్రాంగణం పునీతమవగా, స్వామివారి హారతితో మూడవ రోజు కార్యక్రమాలు ముగిశాయి.

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు - మేధస్సుకు, పరిజ్ఞానానికి మార్గదర్శకాలు

గ్రంథాలయాలకు వెళితే మేధస్, పరిజ్ఞానం చెంది ఉన్నత శిఖరాలకు చేరచ్చు : ఏపీ %చీÍు% డీన్ డాక్టర్ సందీప్





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 21.**గ్రంథాలయాలు కేవలం విజ్ఞాన భాండాగారాలు మాత్రమే కాకుండా ఆధునిక దేవాలయాలుగా భావించాలన్నారు ఏపీ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (%చీÍు%) ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డీన్ డాక్టర్ వి. సందీప్.
%చీÍు% ఆంధ్రప్రదేశ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గ్రంథాలయం లో వారం రోజులపాటు నిర్వహించిన గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ చైర్మన్, ఆచార్యులు డాక్టర్ కార్తికేయ శర్మ అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ "సమాజ పురోభివృద్ధికి జ్ఞానం మూలాధారం. పుస్తక పఠనం మేధోశక్తిని పెంచుతుంది. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ కొంత సమయాన్ని గ్రంథాలయానికి కేటాయించాలి" అని సూచించారు.
డీన్ అకాడెమిక్ డాక్టర్ ఎన్. జయరామ్ మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారానే నిజమైన జ్ఞాన సంపాదన సాధ్యమని వ్యాఖ్యానించారు.
డీన్ విద్యార్థుల జీవన ప్రగతి %ౖ% అంతర్జాతీయ సంబంధాలు డాక్టర్ జి.బి. వీరేశ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా గ్రంథాలయంలో లభించే వివిధ గ్రంథాలను చదవాలని సూచించారు.
కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ కార్తికేయ శర్మ మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇందులో భాగంగా నిర్వహించిన బుక్ రివ్యూ, బుక్ ట్రెజర్ హంట్, పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, జ్ఞాపికలు, ధృవపత్రాలు అందజేశారు. విజేతల్లో హార్స్ మిశ్రా, సౌరభ్ సింగ్, యశ్విని రెడ్డి, శ్రీకరి, దీక్షిత, మన్మథ ఉన్నారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లైబ్రేరియన్ కమల మహంతి, సూపరింటెండెంట్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి యోగ పోటీలకు మోదుగగుంట హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు బడుగు చంద్రశేఖర్ ఎంపిక

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, నవంబర్ 21.**ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలు శుక్రవారం విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో మోదుగగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బడుగు చంద్రశేఖర్ అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించాడు.
రాష్ట్ర స్థాయిలో మెరుపు ప్రతిభను కనబరచిన చంద్రశేఖర్ జాతీయ స్థాయి యోగ పోటీలకు ఎంపిక కావడంతో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక విద్యావేత్తలు ఆనందం వ్యక్తం చేశారు.
యోగమార్గంలో తన కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఫలితమే ఈ విజయమని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో కూడా తెలుగు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



## వినోద్ మిశ్రా నగర్ లో విప్లవ వీరుల విగ్రహాల ఆవిష్కరణ పై ప్రచారం.

కూటమి ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యలపై పాంప్లెట్లు విడుదల చేసిన వినోద్ మిశ్రా పార్టీ.



**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 21:** పట్టణంలో వినోద్ మిశ్రా నగర్లో డిసెంబర్ 20వ తేదీన విప్లవ వీరులు చారు మజుందార్, షాహిద్ భగత్ సింగ్ విగ్రహాలను ఆవిష్కరించనున్నట్లు సిపిఐ (ఎమ్ ఎల్) వినోద్ మిశ్రా పార్టీ వ్యవస్థాపక కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా విగ్రహావిష్కరణ ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. అలాగే మండలంలో నెలకొన్న సమస్యలపై, ఎన్డీఏ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ముద్రించిన పాంప్లెట్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కొసిరెడ్డి గణేశ్వరరావు మాట్లాడుతూ డిసెంబర్ 20 వినోద్ మిశ్రానగర్ లో చారు మజుందార్ షాహీద్ భగత్ సింగ్ ల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆరోజు ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి వినోద్ మిశ్రా నగర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నామని తెలిపారు. అనంతరం వినోద్ మిశ్రా కమ్యూనిటీ హాలులో మహాసభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించి సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కందుల ప్రసాదు, కొంతం సోమరాజు, ఎలమర్తి మణి, అనకాపల్లి కుమారి, కందుల వరలక్ష్మి ,సాచపల్లి సీత, వెన్నెమంగా, కాకర నాగమణి,కె. నూకరాజు. సందకఉష ,పశ్చిమల్ల సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్న కంబాల

అన్నసమారాధన కార్యక్రమానికి పది వేలు రూపాయలు విరాళం..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్ 21:** కోరుకొండ మండలం నరస్సాపురం గ్రామంలోని చొంగ వారి రచ్చబండ వద్ద శుక్రవారం జరిగిన కార్తీక అన్నసమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత ఏగులమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆయనను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు పదివేల రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం గ్రామంలోని దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అభివృద్ధి సహకరించాలని గ్రామస్తులు కోరగా స్పందించిన ఆయన ఆలయ అభివృద్ధి సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సఫాయి కర్మచారి యువతకు రుణాలు కోరుతూ దరఖాస్తులు





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 21:**తూర్పుగోదావరి జిల్లాలోని సఫాయి కర్మచారి వృత్తిలో ఉన్న నిరుద్యోగ యువతకు ఎన్ ఎస్ సి కే డి సి పథకం ద్వారా సబ్సిడీపై సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాల మంజూరు కోసం దరఖాస్తులు కోరుతున్నామని జిల్లా షెడ్యూల్డ్ కులముల సహకార సంఘం కార్యనిర్వాహక సంచాలకులు
జె. సత్యవతి తెలిపారు. పై పథకం కింద 29-11-2023న ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులముల ఆర్థిక సహకార సంఘం వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కాకినాడ జిల్లాకు మంజూరు చేసిన 3000 లీటర్ల సామర్థ్యం గల సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాలు తిరిగి కేటాయింపు కోసం అందుబాటులో ఉన్నాయన్నారు. గతంలో లబ్ధిదారులుగా ఎంపికై, ఋణాన్ని చెల్లించడంలో విఫలమైన వారి వాహనాలను పథకం షరతుల మేరకు కొత్త అర్హులైన అభ్యర్థులకు మళ్లీ మంజూరు చేస్తామన్నారు. ఆసక్తి, అనుభవం క్రింది అర్హతలు కలిగిన అభ్యర్థులు 30-11-2025 లోపు, స్వయంగా లేదా పోస్టు ద్వారా, కాకినాడలోని జనరల్ ఆసుపత్రి, ప్రగతి భవన్‌లోని జిల్లా ఎస్. కార్పొరేషన్ కార్యాలయానికి దరఖాస్తు చేయలన్నారు 5 మంది కలిసి ఒక గ్రూపుగా ఏర్పడా లని
గ్రూపులోని ప్రతి సభ్యుని వద్ద సఫాయి కర్మచారి సర్టిఫికేట్ తప్పనిసరిగా ఉండాలని, గ్రూపులో కనీసం ఒకరికి హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, వాహనం విలువలో సబ్సిడీకి మినహాయించి మిగిలిన ఋణాన్ని 6శాతం వడ్డీతో 72 నెలసరి వాయిదాలలో ఈ కార్యాలయానికి క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు. ఒక్కో వాయిదా రూ. 33,064/- గా నిర్ణయించామని, మొబైల్ నంబర్ 6281817023 సంప్రదించాలన్నారు.

## ఉద్యోగుల పీజీఆర్ఎస్‌కు 11 అర్జీలు స్వీకరణ



**కాకినాడ, పెన్ పవర్,నవంబర్ 21:**ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని లక్ష్యంగా శుక్రవారం సాయంత్రం కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హాలులో నిర్వహించిన ప్రత్యేక ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో మొత్తం 11 అర్జీలు స్వీకరించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి జె. వెంకటరావు తెలిపారు.ఉద్యోగుల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.జిల్లాలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి నెల మూడో శనివారం ప్రత్యేక గ్రీవెన్స్ సమావేశం నిర్వహిస్తున్నట్లు గుర్తు చేస్తూ, ఈ అవకాశాన్ని ఉద్యోగులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని డీఆర్వో సూచించారు.

## మార్షల్ ఆర్ట్సపై ఉచిత శిక్షణుపోస్టర్ ఆవిష్కరించిన ముదునూరి బ్రదర్స్






**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 21:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండల కేంద్రంలో మార్షల్ ఆర్ట్సపై ఉచిత శిక్షణ కార్యక్రమం ప్రారంభం కానుంది. గురువారం నుండి ఆర్చరీ, టైక్వాండో, బాక్సింగ్‌లలో శిక్షణను మార్షల్ ఆర్ట్స్ నిపుణుడు, సచివాలయ ఉద్యోగి టీ. అబ్బులు అందించనున్నారు.ఈ మేరకు ఉచిత శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్‌సింగ్), ఆయన సోదరుడుఆత్రేయపురం సహకార సంఘం చైర్మన్ ముదునూరి రామభద్రరాజులు ఆవిష్కరించారు.ఆత్రేయపురం రౌండ్ పార్క్ వాకింగ్ ట్రాక్‌కు సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకూ శిక్షణ అందించనున్నారు. తాను నేర్చుకున్న విద్యలను గ్రామీణ విద్యార్థులకు అందించాలని సంకల్పంతో 36 ఏళ్లుగా పలు ప్రాంతాల్లో ఉచిత కేంద్రాలు నిర్వహించి పలువురిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై నిలబెట్టినట్టు అబ్బులు తెలిపారు.మార్షల్ ఆర్ట్స్ సాధనతో విద్యార్థులు ఆరోగ్యంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు ప్రభుత్వ పోటీలలో పాల్గొని ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని చెప్పారు. శిక్షణ పొందదలచిన వారు మూడు ఫోటోలు, మూడు ఆధార్ కార్డు ప్రతులతో 99893 83418 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.శుక్రవారం ఆయన శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు ప్రాథమిక శిక్షణతో పాటు మోటివేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోచ్ కె. దుర్గా, ఎం.ఎన్. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భీమడోలు మండలంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యాచరణ ప్రణాళిక






**ఏలూరు నవంబర్ 21 పెన్ పవర్ :** ఉంగుటూరు నియోజకవర్గం భీమడోలు మండలంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ శిక్షణ కొరకు మండలంలోని పొలసానిపల్లి గ్రామాన్ని ఎంపిక చేసి శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శిలు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డ్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని సామర్లకోట ఎక్స్టెన్షన్ ట్రైనింగ్ సెంటర్ ఫ్యాకల్టీ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ పద్మావతి దేవి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ సుబ్బారావు, మాస్టర్ ట్రైనర్ సోరప్పగూడెం పంచాయతీ కార్యదర్శి ముత్తయ్య, పొలసానిపల్లి పంచాయతీ కార్యదర్శి యు వి కృష్ణంరాజు, భీమడోలు పంచాయతీ కార్యదర్శి కేవిఎల్ తనూజ, గుండుగొలను పంచాయతీ కార్యదర్శి రత్నాకర్, అంబర్ పేట పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## మొసలపల్లి స్మశానవాటిక వెల్నెస్ సెంటర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, పెన్ పవర్, నవంబర్ 21**:గ్రామాల అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ను యిస్తుందని పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు.



మండలం పరిధి మొసలపల్లి గ్రామంలో సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామంలోని స్మశానవాటిక పరిస్థితిని పరిశీలించి అవసరమైన అభివృద్ధి పనులకు త్వరలోనే ప్రతిపాదనలు సిద్ధం చేసి, త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.
గ్రామ పంచాయతీ వద్ద నిర్మాణం మధ్యలో ఆగిపోయిన వెల్నెస్ సెంటర్ పనులపై కూడా ఆయన అధికారులు తో చర్చ చేసి, పనులను త్వరలోనే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో దంతులూరి శ్రీ నురాజు, వాసంశెట్టి కుమార్ పంచాయతీ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## థీమ్-5 లో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ గా కోనలోవ...







**అడ్డతీగల, పెన్ పవర్,నవంబర్ 21:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రమంతటా ఒక గ్రామ పంచాయతీ లో, ఒక గ్రామం ను ఎంపిక చేసి క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ థీమ్-5 లో భాగంగా అడ్డతీగల ఎంపీడీవో కుమార్ ఆధ్వర్యంలో అడ్డతీగల మండలం, కొనలోవ గ్రామము లో మండలంలో గల 22 గ్రామ పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రాలు మరియు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ మొత్తం 122 మందిని ఎస్ డబల్యుపిసి షెడ్ వద్ద తడి చెత్త , పొడి చెత్త ను వేరు చేయడంవర్మీ తయారు చేయడం పై అవగాహన కల్పించారు,తదనంతరం టీమ్ లు గా విభజించి ఒక్కో వీధికి ఇన్చార్జి గా పంచాయతీ కార్యదర్శిని నియమించి, ప్రత్యేక పారిశుధ్యం డ్రైవ్ ను నిర్వహించారు. ఈ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం లో 3 టన్నులు చెత్తని సేకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ వై. గణేష్ బాబు, స్థానిక సర్పంచ్ బి.అర్జమ్మ , 22 గ్రామ పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రాలు మరియు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటీ సేవలు వినియోగించుకోండి...



**అడ్డతీగల, పెన్ పవర్,నవంబర్21:** అడ్డతీగల మండలం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో షేరిన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సిబ్బంది ఎంపీడీవోకుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి, ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కువ శాతం ప్రజలు మలేరియా, టైఫాయిడ్ బారిన పడుతున్నారు, వాటి నివారణ కొరకు సెరీన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా, ప్రజలకు టైఫాయిడ్ గురించి గ్రామాల్లో అవగాహన కలిగిస్తూ, టైఫాయిడ్ ఎక్కువగా ఉన్న గ్రామాల్లో ప్రజలకు టైఫాయిడ్ రాకుండా టీకా వేయటం జరుగుతుందని, స్థానిక ఎంపీడీవో కుమార్ కు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు వివరించడం జరిగింది. ఎంపీడీవో మాట్లాడుతూ వైద్యం పట్ల సెరీన్ హెల్త్ కౌన్సిలింగ్ వారు పూర్తి అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ప్రజా ప్రతినిధులు సర్పంచులు ప్రజలు వీరికి సహాయ సహకారాలు అందించాలని ఎంపీడీవో కోరారు . స్థానిక ఎల్లవరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దేవిప్రింక టైఫాయిడ్ నివారణకు సెరీన్ అల్లూరి ట్రైబల్ హెల్త్ కౌన్సిలింగ్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంపు నిర్వహించడనీకి, మా మెడికల్ సిబ్బంది నుంచి ఆశ వర్కర్లను, ఏఎన్ఎం, మీ సేవా సంస్థకి తోర్పడే విధంగా చర్యలు చేపడతామని అన్నారు, ఈకార్యక్రమంలోరంపచోడవరం డివిజన్ బోర్డు మెంబర్ సభ్యులు నరసింహ రెడ్డి, సూపర్ వైజర్ రాజవొమ్మంగి, అడ్డతీగల సూపర్ వైజర్ రాజు బాబు,రాజవొమ్మంగి కోఆర్డినేటర్ శోభన్ బాబు, అడ్డతీగల మండల కోఆర్డినేటర్ ఎమ్. దుర్గాప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్స్ రామకృష్ణ, వెంకటేశ్వర్లు, సత్యవెంకట దుర్గా దేవి,రూపులమ్మ పాల్గొన్నారు.

## కాకినాడలో నవంబర్ 25న సిపిఐ జిల్లా విస్తృతస్థాయి సమావేశం




**కాకినాడ, పెన్ పవర్ నవంబర్ 21:**భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కాకినాడ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నవంబర్ 25న మంగళవారం ఉదయం స్థానిక అపోలో ఆస్పత్రి వెనుకనున్న ఎన్జీవో హోంలో నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ ప్రకటించారు.ఈ సమావేశానికి సిపిఐ నూతన రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య మరియు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, జిల్లా ఇంచార్జ్ తాటిపాక మధు ముఖ్య అతిథులుగా హాజరవనున్నట్లు ఆయన తెలిపారు. నూతన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన ఈశ్వరయ్య తొలిసారిగా కాకినాడ జిల్లాకు రావడం పార్టీకి ప్రత్యేక సందర్భంగా ప్రసాద్ తెలిపారు.పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలు, విద్యార్థి%-%యువజన సమస్యలు, పెన్షన్లు, గృహహక్కులు వంటి ప్రజా సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఈ సమావేశం కీలకంగా ఉండనుందని చెప్పారు.జిల్లా సిపిఐ కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కార్యర్తలు తప్పనిసరిగా సమావేశానికి హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

# విక్రయించిన ధాన్యానికి ఐదు గంటల్లో రైతు ఖాతాలకు చెల్లింపులు






* ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన
* ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

**అంబాజీపేట: పెన్ పవర్, నవంబర్ 21**:అన్నదాతల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం వేగవంతమైన చర్యలు తీసుకుంటోందని పి. గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. గంగలకుర్రు సొసైటీ చయర్ పర్సన్ అల్లాడ సూర్యనారాయణ మూర్తి (రవి) ఆధ్వర్యంలో వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు విక్రయించిన ధాన్యానికి ఐదు గంటల్లోపే చెల్లింపులు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమయ్యేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రతి రైతు ధాన్యాన్ని ప్రభుత్వమే పూర్తిగా కొనుగోలు చేస్తుందన్నారు.

ప్రస్తుతం వాతావరణం ప్రతికూలంగా ఉండడంతో, తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు తక్షణమే కోతలు పూర్తి చేసుకో వాలని ఎమ్మెల్యే సూచించారు.

సొసైటీ భవనం పూర్తిగా శిథిలావస్థలో ఉన్న విషయాన్ని ఎమ్మెల్యే కి చైర్ పర్సన్ రవి వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపితే సంబంధిత అధికారులకు పంపించి త్వరితగతిన చర్యలు తీసుకొనేలా చూస్తామని హామీ ఇచ్చారు.

సొసైటీ సమీపంలో ఉన్న కాలనీలో అసంపూర్తిగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ భవనాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. త్వరలోనే పనులు పూర్తి అయ్యేలా చేయిస్తామని హామీ ఇచ్చారు.

గ్రామ రైతులు పొలం ప్రాంతాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేదని వివరించగా, దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే రోడ్డు సాంక్షన్ చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ డైరెక్టర్ శిరిగినీడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ లు కాండ్రేగుల శ్రీ నివాసరావు, దొంగ నాగేశ్వరరావు, ఏఎమ్ సి వైస్ చైర్మన్ కొర్లపాటి ఢిల్లీ, దొమ్మేటి సాయికృష్ణ , సొసైటీ చైర్ పర్సన్ లు సుంకర గణపతి రావు, కుడుపూడి రాంబాబు, కూటమి నాయకులు, గూడాల ఫణి, కొర్లపాటి గోపి, మైపాల తాతాజీ, రవణం రాము, నాగాబత్తుల సుబ్బారావు, వాసంశెట్టి కుమార్, కొప్పునీడి ఈశ్వరరావు వంగా చిన్నా, సొసైటీ డైరెక్టర్ లు నెల్లి వరలక్ష్మి, కాగితాపల్లి పద్మావతి, సిఈవో జి. ఎన్. ఎం. మణిశంకర్, సిబ్బంది కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ ద్వారా 6 మందికి రూ.12.81 లక్షల చెక్కుల పంపిణీ

* సానా సతీష్ బాబు కార్యాలయంలో కార్యక్రమం

**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 21:**వైద్య చికిత్స ఖర్చులతో ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పెద్ద ఆధారంగా మారుతోందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.12.81 లక్షల విలువైన చెక్కులను మొత్తం ఆరుగురు లబ్ధిదారులకు అందజేశారు. కాకినాడ, కాకినాడ రూరల్ మరియు పిఠాపురం ప్రాంతాలకు చెందిన కుటుంబాలు ఈ సహాయాన్ని పొందాయి.ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, పేద కుటుంబాలు వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సహాయం అందిస్తున్నారని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.సీఎంఆర్ఎఫ్ కోసం వచ్చే ప్రతి అభ్యర్థనను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తక్షణమే పరిశీలించి, అర్హులైన వారికి వేగంగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో అరిగెల శ్రీనివాసరావు (బున్ని), మేకా లక్ష్మణరావు, పి.ఏ. గౌరిశంకర్, ఆనంద్ న్యూటన్, చింతపల్లి అర్జున్, దేవు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

ఎంపీడీవో లక్ష్మణరావు





**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 21 :**పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంపీడీవో లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం మండలంలోని మొల్లేరు లక్కొండ ఆముదాల బంద గ్రామాల్లో విలేజ్ కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. తడి పొడి చెత్తలను వేరువేరుగా నిలువచేసి పంచాయతీ సిబ్బందికి అప్పగించాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో క్లాప్ మిత్ర లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుకోలు కేంద్రం ప్రారంభం

* వ్యవసాయశాఖఅధికారి వి.ఎల్.కె.వర్మ
* ప్రజాప్రతినిధులు వివిధపార్టీలనాయకులు





**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.21:**మండలంలోని రేఖపల్లివెలుగుకార్యాలయంవద్ద శుక్రవారం వ్యవసాయశాఖఅధికారి వి.ఎల్.కె.వర్మ, మండలప్రజాప్రతినిధులు ద్వారావరిధాన్యం కొనుకోలు కేంద్రాన్నిప్రారంభం చేశారు.అనంతరం ములకన పల్లి,పెద్దమట్టపల్లి,వరిధాన్యంకేంద్రాలు ప్రారంభంచేయడం జరిగింది. ఈసందర్భంగా వ్యవ సాయశాఖఅధికారి వి.ఎల్.కె.వర్మ,మాట్లాడుతూ వరిధాన్యం సాదారణరకం ఎం.టి.యు.11,21,రకం వందకెజీలు రెండువేలమూడు వందలఅరవై తొమ్మి ది.రూపా యలుఇవ్వడంజరుగుతుందని,ఈఅవకా శాన్నిమండలరైతులు సద్వినియో గంచేసుకోవా లని,కోరారు.ఈ కార్యక్రమంలోమండల తహసీల్దార్, సరస్వతి,ఎం.పి.పి.కారంలక్ష్మీ,జడ్పిటీసీ వాళ్ల రంగారెడ్డి,మాజీజడ్పిటీసీ ముత్యాలరామారావు, ఎంపిటీసి బంధంవిజయలక్ష్మి,రేఖపల్లి,పంచాయతీ సర్పంచ్, పూనెంసరోజిని,టిడిపిపార్టీ మండలఅధ్య క్షులు బొర్రానరేష్,కుమార్,జనసేన పార్టీమండల అధ్యక్షులుఎం .సాయికృష్ణ,వై.సి.పి.పార్టీమండలఅధ్యక్షులు మాదిరెడ్డిసత్తిబ ాబు,సి.పి.ఎం.పార్టీనాయ కులు పులిసంతోష్,కుమార్,టిడిపిపార్టీనాయకులు సూర్యప్రకాశరావు,సి.ఈ.ఓ.శ్రీనివాసరావు,వ్యవసా యశాఖసిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



ఎంపీడీవో రాజ్ మనోహర్

**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 21.**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మండల అభివృద్ధి అధికారి జి రాజమనోహర్ అన్నారు. మండలంలోని జగన్నాధపురం గ్రామంలో క్లీన్ అండ్ గ్రీన్ విలేజ్ కార్యక్రమాన్ని శుక్రవార నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో స్థానిక అధికారులతో కలిసి గ్రామంలో పర్యటించారు. పారిశుధ్యానికి సంబంధించి గ్రామస్తులతో మాట్లాడారు. అనంతరం సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సహాయ మండల అభివృద్ధి అధికారిని మంగతాయారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చు అన్నారు. పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. పంచాయతీకి సంబంధించి చెత్త తరలించే వాహనాలు వచ్చినప్పుడు పొడి చెత్త తడి చెత్త వేరువేరుగా వేయవలసిందన్నారు. అయితే ఈ కార్యక్రమానికి సంబంధించి షెడ్ మిత్ర, గ్రీన్ గార్డ్స్ కి శిక్షణ సైతం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలు పారిశుధ్యం పై అవగాహన కలిగి పరిశుభ్రత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముందు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ లా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల యువత అధ్యక్షులు పసుమర్తి రాఘవ, మాజీ సర్పంచ్ సచ్చిదానంద, ఈదుపుగంటి సుబ్రహ్మణ్యం ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, పారిశు ధ్య సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యా బోధన జరగాలి





**గంగవరం, పెన్ పవర్ ,నవంబర్ 21:**పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన జరగాలని ఎంపీపీ కృష్ణారెడ్డి ,ఎంపీడీవో లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ గంగాదేవి ఆదేశించారు. శుక్రవారం లక్కొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, గంగవరం లోని లూథరన్ ఎయిడెడ్ పాఠశాలలో వారు ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న విద్య బోధనపై పై ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు చేయాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. లకొండ ప్రభుత్వ పాఠశాలలో ఎంపీడీవో లక్ష్మణరావు విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరీక్షించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘు బాబు దొర తదితరులు ఉన్నారు.

## పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమం అభివృద్ధి: ఎంపీపీ గొల్లపల్లి.





* సర్వసభ్య సమావేశంలో 2025-26 సవరణ బడ్జెట్,
* 2026-27 అంచనాల బడ్జెట్ పై సమీక్ష.
* కొంతమంది అధికారులు తీరుపై ఎంపిపి ఆగ్రహం.

**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 21:** పార్టీలకు అతీతంగా మండలంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి అన్నారు. స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్లో మండల సర్వసభ్య సమావేశం శు క్రవారం నిర్వహించారు. ఎంపీపీ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో 2025- 26 సవరణ బడ్జెట్, 2026- 27 అంచనాల బడ్జెట్ పై సమీక్ష నిర్వహించారు. మండలంలో జరిగిన అభివృద్ధి పనులపై, నిర్వహించనున్న అభివృద్ధి పనులపై మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు సమావేశంలో సభ్యులకు చదివి వినిపించారు. హౌసింగ్ నిర్మాణాలు వేగవంతం చేయాలని, పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణంలో తీవ్ర జాప్యం చేస్తుండడం సరైన పద్ధతి కాదని ఎంపీపీ అన్నారు. వీలైనంత త్వరగా గ్రామాల్లో రోడ్ల నిర్మాణం పూర్తి చేయడానికి పనులు వేగవంతం చేయాలని సూచించారు. మండల విద్యాశాఖ అధికారులు పనితీరు ఏమాత్రం బాగోలేదని, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు తమకు తామే చేసుకుంటున్నారని, ప్రజాప్రతినిధులకు ఏమాత్రం తెలియజేయటం లేదని ఎంపీపీ మండిపడ్డారు. ప్రోటోకాల్ ప్రకారం అధికారులు వ్యవహరించకపోతే తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఆకస్మిక తుఫానులతో బంబేలెత్తుతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పంటలు భద్రపరుచుకోవడానికి,నూర్పుడు చేసుకునేందుకు ప్రభుత్వ స్థలాలను కేటాయించాలని కేటాయించాలని ఎంపీటీసీలు సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణం నత్త నడకన నడుస్తుందని అన్నారు. ధాన్యం కొనుగోలులో తేమ శాతం ఎక్కువ ఉంటుందని రైతులను అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని సభ్యులు తెలపగా, రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనే బాధ్యత తీసుకుంటామని సమావేశం లో ఎంపీపీ ప్రకటించారు. రైతులకు డిఎపి, కాంప్లెక్స్ ఎరువులు భూతత్వాన్ని బట్టి రైతులు పడవలసి ఉంటుందని అగ్రికల్చర్ అధికారులు ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలి అన్నారు. హార్టికల్చర్ లో పామాయిల్ తోటల పెంపకం పై అనేక సబ్సిడీ పథకాలు ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు. అలాగే వెదురులో చాలా రకాలు వచ్చాయని వెదురు పెంపకం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని హార్టికల్చర్ అధికారులు సభకు తెలిపారు. అయితే కొన్ని శాఖల అధికారులు గ్రామాల్లో జరిగే అభివృద్ధిపై స్థానిక ఎంపీటీసీలకు, ప్రజా ప్రతినిధులకు తెలియకుండా పనులు చేస్తున్నారని సభ్యులు ఆరోపించారు. మండల శాఖ అధికారులు ప్రతి ఒక్కరూ ప్రోటోకాల్ ను పాటించాలని స్థానిక ప్రజాప్రతినిధులకు, విలేకరులకు కార్యక్రమాల గూర్చి ముందస్తుగానే విధిగా తెలియజేయాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు చిక్కాల రాజ్యలక్ష్మి, సాదే లోవ రాజు, ఎంపీడీవో రవి కుమార్ వర్మ, ఏవో ఎం మేరీ, ఎంపీటీసీలు ఇజనగిరి ప్రసాద్, కొప్పుల బాబ్జి, ఎంపీటీసీలు, వివిధ గ్రామల సర్పంచులు, కార్యదర్శులు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మెట్ట ప్రాంతంలోముమ్మరంగా పొగాకు నాట్లు





**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 21.**అంతర్జాతీయ వాణిజ్య పంట అయిన వర్జీనియా పొగాకు నాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. పసుపు బంగారం గా పిలువబడుతున్న ఈ వర్జీనియా పొగాకు అంతర్జాతీయ పంట గా పేరు ప్రఖ్యాతలు గాంచిఇటు ప్రభుత్వానికి రైతాంగానికి అధిక ఆదాయాన్నిచ్చే ముఖ్యమైన పంట గా మారింది. మెట్ట ప్రాంతంలోని గోపాలపురం, దేవరపల్లి, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం, బుట్టాయిగూడెం తదితర మండలంలోని వేలాది ఎకరాల్లో రైతులు ఈ పంటను ఏళ్ల తరబడి సాగు చేస్తున్నారు.వాస్తవానికి అక్టోబర్ మొదటివారం నుండి నాట్లు ప్రారంభం కావాలి. వరుస తుపానుల ప్రభావంతో భూమి అనుకూలించక రైతులు నాట్లు వేయడానికి వెనుకడుగు వేశారు.
నవంబర్ రెండవ వారం నుండి వాతావరణం పొడిగా ఉండటంతో ఒక్కసారిగా రైతులు నాట్లు వేసే పనులు నిమగ్నమయ్యారు. రేయింబవళ్లు తేడా లేకుండా పొలాన్ని దున్ని నాట్లకు సిద్ధం చేశారు. ప్రస్తుతం ప్రతి ఊరిలోనూ దాదాపుగా అందరూ నాట్లు వేసే పనులు నిమగ్నమై ఉన్నారు. ఇది మొదలు పొగాకు అమ్మకాలు పూర్తయ్య వరకు రైతులకు వ్యవసాయ కూలీలకు క్షణం తీరిక లేకుండా నిత్యం ఏదో ఒక పని ఉంటూనే ఉంటుంది. వాస్తవానికి పొగాకు పంట ఆరు నెలలు అయినప్పటికీ అమ్మకాలతో కలిపితే ఏడాది పంటగా అవుతున్నది. గత ఏడాది పండించిన పొగాకును నవంబర్ రెండవ వారం వరకు రైతులు విక్రయిస్తూనే ఉండడం గమనార్హం. అయితే ఈ ఏడాది నాట్లు ఆలస్యంగా ప్రారంభం అవడంతో పంట ఎలా ఉంటుంది అనేది రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు పూర్వపు పద్ధతిలో నాట్లు వేస్తుండగా, మరికొందరు మల్చింగ్ ద్వారా నాట్లు వేస్తున్నారు. గతంలో అన్ని పనులు మనుషులు ద్వారా జరిగేవి. ప్రస్తుతం కొందరు రైతులు మనుషుల అవసరాన్ని కాస్త తగ్గించి యంత్రాల సహాయంతో వ్యవసాయ పనులు చేస్తున్నారు.

## జగ్గంపేట గురుకుల పాఠశాల విద్యార్థి ఘటనపై సమగ్రమైన విచారణ చేయాలి




**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 21:** జగ్గంపేట సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో తీవ్రంగా గాయపడిన విద్యార్థి ఘటన పై సమగ్రమైన విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కాకినాడ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం జగ్గంపేట గురుకుల పాఠశాలను ఎస్ఎఫ్ఐ బృందం సందర్శించింది. హాస్టల్ లో అమ్మాయి పడిపోయిన ప్రాంతాన్ని పరిశీలించి, విద్యార్థులను కూడా ఘటన కోసం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో ఉన్న విద్యార్థులకు రక్షణ లేకుండా పోతుందని విమర్శించారు. జగ్గంపేటలో గురుకుల పాఠశాలలో ఈనెల 14వ తేదీన విద్యార్థి భవనం పైనుంచి పడి తీవ్రమైన గాయాలతో ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి కాకినాడలో వైద్యం పొందుతుందని ఆ విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. 14వ తేదీన ఘటన జరిగితే అధికారులు గుట్టుచప్పుడు కాకుండా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. అమ్మాయి భవనం పైనుంచి పడిపోవడానికి గల కారణాలను ప్రభుత్వం వెంటనే విచారణ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టల్ సిబ్బంది ఈ విషయాన్ని గుట్టు చప్పుడు కాకుండా ఉంచటం కోసం భవనం మీద నుంచి పడిపోతే మెట్ల మీద నుంచి పడిపోయిందని చెప్పడం సరికాదన్నారు. విషయం తెలుసుకుని వెళ్లిన స్థానిక పోలీస్ అధికారులు, తహసీల్దార్ ఘటనా స్థలాన్ని పరిశీలించి ఏ విధంగా జరిగిందో వివరణాత్మక విచారణ చేయకుండా కేవలం తూతూ మంత్రంగా ఉండడంతో విషయాన్ని పక్కదోవ పట్టించే వైఖరి కనబడుతుందని ఆరోపించారు. హాస్టల్ భవనంలో సీసీ కెమెరాలు ఉన్నాయని అమ్మాయి పడిపోయిన ప్రాంతాన్ని కూడా సీసీ కెమెరా కవరయ్యే విధంగా ఉన్న పోలీసు అధికారులు సీసీ కెమెరాలు ఇప్పటివరకు ఎందుకు సేకరణ చేయలేదని ప్రశ్నించారు. అదేవిధంగా అమ్మాయి పడిపోయిన వెంటనే జగ్గంపేట ప్రభుత్వ హాస్పిటల్ తీసుకెళ్లామని హాస్టల్ సిబ్బంది చెప్తున్నారని విపరీతంగా దెబ్బలు తగిలితే హాస్పిటల్ వారు ఎమ్మెల్సీ కేసు నమోదు చేయాలని కానీ ఈ ఘటనపై ఇప్పటి వరకు ఎమ్మెల్సీ కేసు నమోదు చేయకపోవడం అనేక అనుమానాలు తావిస్తుందన్నారు. జరిగిన ఘటనపై కేసు నమోదు చేయాలని కోరుతూ విద్యార్థిని కుటుంబ సభ్యులతో కలిసి జగ్గంపేట పోలీస్ స్టేషన్ లో ఎస్ఎఫ్ఐ బృందం ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్.లోవరాజు, జిల్లా గర్ల్స్ కన్వీనర్ చిన్ని, మండల నాయకులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సమావేశంలో పిల్లల దత్తత పై అవగాహన కార్యక్రమం.




**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 21:** మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మహిళాభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ నందు సమగ్ర బాల పరిరక్షణ పథకం లో భాగంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నవంబర్ 1 నుండి 30వ తేదీ వరకు పిల్లల దత్తత కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి నరసింహ మాట్లాడుతూ పిల్లలను దత్తత తీసుకోవడంలో ప్రతీ ఒక్కరూ మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా చట్టబద్ధంగా పిల్లలను దత్తత తీసుకోవాలని సూచించారు.
అలాగే చట్ట వ్యతిరేకంగా దత్తత తీసుకుంటే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ నెల అంతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దత్తత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ పద్మావతి సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చిక్కాల రాజ్య లక్ష్మి, సాదే లోవ రాజు,ఎంపీడీఓ రవికుమార్ వర్మ, ఈఓలు సూర్యకుమారి,చక్రావేణి, గ్రామాల సర్పంచ్ లు, కార్యదర్శులు ,ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో సోలార్ రూఫ్‌టాప్‌లకు లోన్ సదుపాయం - ఐటీడీఏ పీఓ స్మరణ్ రాజ్




**రంపచోడవరం, పెన్ పవర్ నవంబర్ 21:** ఏజెన్సీ ప్రాంతంలో ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసుకునేందుకు లోన్ సదుపాయం కల్పిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బచ్చు స్మరణ్ రాజ్ తెలిపారు. ఐటీడీఏ ప్రాంగణంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనపై ఏపీ ఈపీడీసీఎల్ అధికారులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.
స్మరణ్ రాజ్ మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా సోలార్ రూఫ్‌టాప్‌లకు ప్రభుత్వ రాయితీతో పాటు భారీగా కరెంట్ బిల్లులు తగ్గనున్నాయని చెప్పారు.
సోలార్ ఏర్పాటు చేసుకుంటే 20 సంవత్సరాల పాటు ఇంటి అవసరమైన విద్యుత్తు పొందడమే కాక అదనపు విద్యుత్తును అమ్ముకొని ఆదాయం పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ పథకం పూర్తి స్థాయిలో గృహ వినియోగదారులకు మాత్రమేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈపీడీసీఎల్ అధికారులు పాల్గొన్నారు.

## రహదారులవీధులలో పరిశుభ్రత కార్యక్రమం

- మండలప్రజాపరిషత్,అభివృద్ధిఅధికారి,పి.ఇమ్మానియల్,
- కూటమినాయకులు సచివాలయంసిబ్బంది.కార్యదర్శులు




**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.21:**రాష్ట్ర ప్రభుత్వంప్రవేశపెట్టిన సుస్థిరాభివృద్ధి,లక్ష్యాలలో భాగంగా థీమ్ 5 క్లీన్"అండ్"గ్రీన్ పంచాయతీ ప్రగతి సాధించే దిశగా పంచాయతీరాజ్ కమిషనర్,వి.ఆర్.కె, కృష్ణతేజ,ఆదేశాలమేరకు మండలంలోవడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని వరరామచంద్రాపురం, గ్రామంలోరహదారులవీధులలో పరిశుభ్రత కార్యక్రమాన్ని మండలపరిధిలోని అన్నిపంచాయతీల గ్రీన్ గార్డ్స్ శిక్షణలోభాగంగా స్పెషల్ డ్రైవ్,నిర్వహించడంజరిగింది. మండలపరిషత్ అభివృద్ధిఅధికారి,పి.ఇమ్మానియల్, పర్యవేక్షణలోనిర్వహించడంజరిగింది. ఈకార్యక్రమంలో స్థానిక జడ్పీ.టి.సి,వాళ్ళరంగారెడ్డి,కూటమి వడ్డిగూడెం శివాలయందేవస్థానం చైర్మన్ బొర్రా ఆదినారాయణ, తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, జనసేన పార్టీ అధ్యక్షులు,ములకాల సాయికృష్ణ,మాజీ జడ్పీ.టి.సి,ముత్యాలరామారావు,మండల ప్రజాప్రతి నిధులు,అన్ని పంచాయతీల కార్యదర్శులు,రేఖపల్లి పంచాయతీ సెక్రెటరీ,దుర్గాప్రసాద్,సచివాలయం సిబ్బంది.గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో ప్రజా దర్బార్



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 21:** ప్రతి శుక్రవారం జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బారు నిర్వహించడం జరుగుతుందని దీన్ని ప్రజలు సద్వినియోగ పరచుకోవాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమలు చేసిన ప్రజా దర్బారు కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఈ ప్రజా దర్బారు కోసం ఐదుగురు టీం సభ్యులను నియమించి ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి అధికారుల ద్వారా సమస్య పరిష్కరించడం జరుగుతుంది. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే నెహ్రూ అందరి సమస్యలు ఓపికగా వింటూ వారి వద్ద నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, కన్నబాబు, జనపరెడ్డి బాబు, బుర్రి సత్తిబాబు, నీలం శ్రీను, సుంకవిల్లి రాజు, పాండ్రంకి రాంబాబు, అనుకుల శ్రీకాంత్, చింతల రవికాంత్, కంచుమర్తి రాఘవ, చిట్యాల బాబ్జి, కందుల జమ్మి, మారిశెట్టి రాధా, తదితరులు పాల్గొన్నారు.

## మోతుగూడెం రిజర్వాయర్‌లో గల్లంతైన యువకుడి మృతదేహం వెలికితీత

పోలీసుల గట్టి హెచ్చరిక ప్రమాదకర ప్రవాహ ప్రాంతాలకు దూరంగా ఉండాలి





**చింతూరు పెన్ పవర్ నవంబర్ 21:** మోతుగూడెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ సమాచారం ప్రకారం, ఏలూరు గ్రామానికి చెందిన గనిశెట్టి జగదీశ్వరరావు (26) 19 నవంబర్ సాయంత్రం పుష్ప బ్రిడ్జ్ సమీపంలో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు రిజర్వాయర్‌లో కొట్టుకుపోయాడు. తీవ్ర ప్రవాహంలో గల్లంతైన ఈ ఘటనపై మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు వెంటనే గాలింపు చర్యలు ప్రారంభించారు. రెండు రోజులపాటు నిరంతరంగా కొనసాగిన శోధనలో భాగంగా, 21 నవంబర్ ఉదయం గాలింపు బృందాలు రిజర్వాయర్‌లో మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశాయి. అనంతరం పోస్ట్‌మార్టం పూర్తి చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. విషాదంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులు తీవ్రంగా విలపించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ప్రజలకు కీలక సూచనలు జారీ చేసింది. వాగులు, నదులు, కాలువలు, వాటర్‌ఫాల్స్ ప్రాంతాల్లో, ముఖ్యంగా సీలేరు వాగు, సోకులేరు వాగు పరిసరాల్లో నీటి ప్రవాహం ఎప్పటికప్పుడు మారుతుందనీ, ఇటువంటి ప్రమాదకర ప్రాంతాల్లో ఈత, స్నానం, విహారయాత్రలు చేయడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించింది. ప్రాణాలకు ముప్పుగా మారే నీటిమీద సాహసాలకు దూరంగా ఉండాలని ప్రజలను విజ్ఞప్తి చేసింది. ప్రమాదాల నివారణలో సహకరించాలని, అనవసరంగా ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లవద్దని పోలీసులు పునరుద్ఘాటించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 21:** జగ్గంపేట పోలీస్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ హైవే అధికారులతో సమావేశం నిర్వహించారు. గండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై వీరు చర్చించారు. సమావేశంలో హైవే అధికారులు జగదీష్, మధుబాబు, టోల్ ప్లాజా మేనేజర్ సురేష్, హైవే మొబైల్ సిబ్బంది గిరి, రాము ఉన్నారు.

# కోరుకొండ మండలంలో ఎంఎల్ఎస్ పాయింట్ ను పరిశీలన.





## ఆర్డీవో కృష్ణ నాయక్..

**కోరుకొండ, పెన్ పవర్, కోరుకొండ:** కొరుకొండ మండలంలోని ఎంఎల్ఎస్ పాయింట్ ను పరిశీలించి లబ్ధిదారులకు సేవల సరఫరా సక్రమంగా జరుగుతున్నట్లు నిర్ధారించేందుకు స్టాక్ లభ్యత, పంపిణీ విధానాలు మరియు కేంద్రం యొక్క మొత్తం కార్యకలాపాలను ఆర్డీఓ కృష్ణ నాయక్ పరిశీలించారు. శుక్రవారం ఉదయం కోరుకొండ మండలంలో గాడాల గ్రామంలో రైతు సేవా కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా మాయిశ్చర్ మీటర్ పనితీరు ట్రక్-షీట్ తయారీ ప్రక్రియను సమీక్షించి కేంద్రం వద్ద పారదర్శకంగా మరియు సమర్థవంతంగా కొనుగోలు కార్యకలాపాలు కొనసాగాలని సంబంధిత అధికారులను ఆర్డీవో కృష్ణ నాయక్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ తాసిల్దార్ సుస్వాగతం, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో నలుగురు రౌడీషీటర్లపై బైండోవర్ కేసు



**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 21**: జగ్గంపేటలో నలుగురు రౌడీషీటర్లపై శుక్రవారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాధరావు బైండోవర్ కేసు నమోదు చేశారు. సత్ప్రవర్తనతో మెలగాలని ఎటువంటి గొడవల్లోకి తల దూర్చరాదని వారిని హెచ్చరించారు. మండల గ్రామాల్లో రిప్ రాప్ గా తిరుగుతూ ఎవరినైనా ఇబ్బంది పెట్టినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడరాదని సూచించారు. జగ్గంపేటలో రౌడీయిజానికి పాల్పడితే ఎవరిపైనైనా చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని ఎస్సై రఘునాధరావు పేర్కొన్నారు.

## సత్తెమ్మ పుట్ట వీధి డ్రైనేజీ సమస్యపై ప్రజా ధర్బార్‌లో నేను సైతం టీం వినతిపత్రం



**కొత్తపేట, పెన్ పవర్, నవంబరు21:**కొత్తపేట మండలం కమ్మిరెడ్డిపాలెం సత్తెమ్మ పుట్ట వీధిలో గత ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న డ్రైనేజీ సమస్యపై శుక్రవారం 'నేను సైతం టీం'కుడుపూడి విష్ణుమూర్తి సంబంధిత ప్రజా సమస్యను అధికారులకు తెలియజేశారు. స్థానిక ప్రజలు అనుభవిస్తున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం, కనీసం కచ్చా డ్రైనేజీ నిర్మాణం ఏర్పాటు చేసి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు కి ప్రజా ధర్బార్‌లో వినతిపత్రాన్ని సమర్పించారు.

సత్తెమ్మ పుట్ట వీధిలో డ్రైనేజీ లేమి కారణంగా వర్షాకాలం, గృహ వినియోగ జలాలు చెత్తగా వీధుల్లో నిల్వ కావడం, దుర్వాసన, దోమల పెరుగుదల, ప్రజలకు రోజువారీ ఇబ్బందులు తీవ్రంగా మారాయి. ఎన్నేళ్లుగా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించాలని కుడుపూడి విష్ణుమూర్తి ఎమ్ఎల్ఏ ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రధాన లక్ష్యం. సత్తెమ్మ పుట్టవీధిలో ఉన్న డ్రైనేజీ ఇబ్బందులు తక్షణమే పరిష్కారం కావాలి. దీనిపై అధికారుల ద్వారా త్వరితగతిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపడతామన్నారు.

## భక్తిశ్రద్ధలతో పోలి పాడ్యమి పూజలు



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 21**: హరిహరాదులకు ప్రీతికరమైన పవిత్ర కార్తీక మాసం ముగిసి మార్గశిర మాసం ప్రవేశిస్తున్న సందర్భంగా పోలి పాడ్యమి పర్వదినాన్ని పెద్దాపురం పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లోని ప్రజలు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మార్గశిర శుక్లపక్ష పాడ్యమి తిథి నాడు మహాసాధ్వి, భక్తురాలైన పోలి సశరీరంగా స్వర్గాన్ని చేరుకున్న ఘట్టాన్ని మననం చేసుకుంటూ వేకువ జామున చెరువులు, నదులు, బావుల వద్ద మహిళలు పవిత్ర స్నానాలు ఆచరించి కార్తీక దామోదరుని స్మరించుకుంటూ అరటి డొప్పల్లో దీపాలను వెలిగించి నీటిలో విడిచి పెట్టారు. తమ మాంగల్యం పది కాలాల పాటు నిలవాలని వేడుకున్నారు. అలాగే తమ కుటుంబ సభ్యులందరి పేరున కూడా దీపాలను నీటిలో వదిలారు. ఈ సందర్భంగా ముత్తైదువులు పండ్లు, పసుపు, కుంకుమ, తాంబూలాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఆ తరువాత దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించిన అనంతరం సాలగ్రామ, దీపదానాలతో పాటు పండితులు, అర్చకులకు స్వయంపాకాన్ని అందజేశారు. కార్తీక మాసం నెలరోజులు భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించి ఉపవాసాలు చేసినవారు పోలి పాడ్యమి రోజు వెలిగించే దీపంతో నెల రోజుల నోముకి ఫలితం పొందుతారని, పంచభూతాత్మకం అయిన శరీరాన్ని పంచభూతాల్లో ఒకటైన పరమేశ్వరుడికి అంకితం చేయడమే దీపాలు నీటిలో వదలడం వెనుకున్న ఆంతర్యమని, ఆత్మ జ్యోతి స్వరూపమని,అందుకే జ్యోతి రూపంలో ఆత్మను భగవంతుడికి దగ్గరకు పంపించడమే ఈ క్రతువు పరమార్థమని ఈ సందర్భంగా పండితులు వివరించారు.

## పోలి పాడ్యమి సందర్భంగా జనార్ధన స్వామి ఆలయానికి పోటెత్తిన భక్త జనం



**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 21:** ఆలమూరు నారద ప్రతిష్ట జనార్ధన స్వామి ఆలయంలో శుక్రవారం స్త్రీలు కార్తీక మాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పోలి స్వర్గం నోము ఆచరించారు. అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని దీపాలు వెలిగించారు.

ఆశ్వయుజ అమావాస్య మొదలుకొని కార్తీక అమావాస్య వరకూ ప్రాతః కాలమే లేచి , నదీ స్నానం చేసి , దీపములను వెలిగించలేనివారు, ఈ పోలి స్వర్గం నాడు తెల్లవారుఝామునే లేచి నదిలో స్నానమాచరించి అరటిదొప్పలో దీపములు వెలిగించి నీటిలో వదిలిపెట్టినా కార్తీకమాసం అంతా తెల్లవారుఝామున నదీస్నానమాచరించిన ఫలితము, దీపములు వెలిగించిన ఫలితము కలుగుతుందని కార్తీక పురాణం ద్వారా తెలుస్తుందని అర్చకులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవానాచార్యులు తెలిపారు. ఆలయ ఛైర్మన్ బైరిశెట్టి రాంబాబు దగ్గర ఉండి భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన



**పెద్దాపురం, పెన్ పవర్, నవంబర్ 21 :** పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, దేవస్థానం సిబ్బంది రమణ, వేద పండితులు నాగదేవర వెంకటశాస్త్రి, ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత: ఎంపీడీవో రాంబాబు

### శీల గ్రామంలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం





**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 21:**గ్రామాల పరిశుభ్రత కేవలం ప్రభుత్వం లేదా పంచాయతీ అధికారుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి గ్రామస్తుడి భాధ్యతగా భావించాలని కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు సూచించారు. మండల పరిధిలోని గ్రామాలను పరిశుభ్రంగా మార్చేందుకు చేపట్టిన ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం భాగంగా శుక్రవారం శీల గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో,గ్రామ పంచాయతీ కార్యదర్శులు సహా వివిధ పంచాయతీల స్వీపర్లు గ్రామంలోని పలు వీధులను పరిశీలించి పరిశుభ్రత స్థితిని సమీక్షించారు. అనంతరం గ్రామ ప్రజలకు చెత్త సేకరణపై అవగాహన కల్పించారు.

గ్రామ సర్పంచ్ కోమలి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో, ఇంటి వద్ద తడిచెత్త, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ స్వీపర్లకు అందజేయాల్సిందిగా ప్రజలకు సూచించారు. చెత్త సేకరణలో స్వీపర్లు, క్లాప్ మిత్రులు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు. గ్రామం పరిశుభ్రంగా,ఆరోగ్యకరంగా ఉండేలా చూడటం పంచాయతీ పాలకవర్గంతో పాటు ప్రతి గ్రామస్తుని బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎం. చక్రపాణి, పంచాయతీ కార్యదర్శులు బి. హేమాదేవి,కె. ఈశ్వరి, కె. అనంతలక్ష్మి, కె. సూరిబాబు,సీహెచ్ సూర్యప్రకాశ్,కె. వి. రవి ప్రసాద్,ఎస్. ఇషాంత్,ఎన్. సాయి కిరణ్ రెడ్డి, కె. మేరీ కుమారి,లహరి, శృతి, పద్మ, గొల్లపాలెం పంచాయతీ పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్..

### రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి..



**కోరుకొండ, పెన్ పవర్, నవంబర్21:** బూరుగుపూడి గేటు వద్ద తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రుడా ఛైర్మన్, రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కరించి ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంగిశెట్టి చంటిబాబు, కోరుకొండ టిడిపి మండల అధ్యక్షులు దూది కాంతారావు, రొంగల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీకి స్టూడెంట్ ఎమ్మెల్యేగా ఎంపికైన అనసూరి లోకేష్.





**ఆలమూరు, పెన్ పవర్, నవంబర్ 21:**భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈనెల 26 వ తేదీన అమరావతిలో జరగనున్న విద్యార్థుల మాక్ అసెంబ్లీకి ఆలమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న అనసూరి లోకేష్ కుమార్ ఎంపికయ్యాడు. మండల, జిల్లా స్థాయిలో లోకేష్ చూపిన ప్రతిభకుకాను ఉన్నతాధికారులు స్టూడెంట్ ఎమ్మెల్యేగా అతన్ని ఎంపిక చేశారు. ఆలమూరు గ్రామానికి చెందిన లోకేష్ తండ్రి సత్యనారాయణమూర్తి వ్యవసాయ కూలీ కాగా, తల్లి అనంతలక్ష్మి గృహిణి. కొత్తపేట నియోజకవర్గానికి స్టూడెంట్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించనున్న లోకేష్ ను డీ ఈవో సలీంభాషా,డీ వై ఈవో రామలక్ష్మణమూర్తి, ఎంపీడీవో రాజు,ఎంఈవో బి అప్పాజీ, రాజు, ఇంచార్జీ ప్రధానోపాధ్యాయుడు పి సత్యనారాయణమూర్తి, ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరరావు, రామానుజుల శేషగిరిరావు, వాకా రాజు, వంటిపల్లి సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

**ఎమ్మెల్యే బండారు ప్రత్యేక ప్రశంసలు**

కొత్తపేట నియోజకవర్గానికి స్టూడెంట్ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించనున్న అనసూరి లోకేష్ ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రత్యేకంగా అభినందించారు. లోకేష్ కు దుస్సాలువా కప్పి ఆశీర్వదించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలతో రాజ్యాంగ దినోత్సవం రోజు అమరావతిలో నిర్వహించనున్న మాక్ అసెంబ్లీలో మన నియోజకవర్గానికి లోకేష్ ప్రాతినిధ్యం వహించడం అభినందనీయమని ప్రశంసించారు.

## సౌతాఫ్రికాతో సెకండ్ టెస్ట్.. గిల్ ఔట్..
# పంత్ చేతికి కెప్టెన్సీ పగ్గాలు

**సౌతాఫ్రికాతో కీలకమైన రెండో టెస్టుకు ముందు అభిమానులకు టీమిండియా చేదు వార్త చెప్పింది. తొలి టెస్టులో మెడ కండరాల నొప్పితో బాధపడిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్, డాక్టర్ల సూచన మేరకు ఈ మ్యాచ్?కు దూరమయ్యాడు. మ్యాచ్ సమయంలో మళ్లీ నొప్పి తిరగబెట్టే ప్రమాదం ఉన్నందున అతడిని ఆడించి రిస్క్ చేయకూడదని జట్టు మేనేజ్?మెంట్ నిర్ణయించింది. స్క్వాడ్ నుంచి తప్పించింది. సెకండ్ టెస్ట్ కెప్టెన్సీ పగ్గాలను రిషబ్ పంత్?కు అప్పగించింది. సౌతాఫ్రికాతో సెకండ్ టెస్ట్ శనివారం నుంచి మొదలు కానుంది. గిల్ ఆడే అవకాశం లేదని బీసీసీఐ స్పోర్ట్స్ సైన్స్ టీమ్ శుక్రవారం ప్రకటించింది.**




**హైదరాబాద్ పెన్ పవర్:** రిషబ్ పంత్ ఇండియా 38వ టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ కీలక మార్పుతో పాటు తుది జట్టులో రెండు ముఖ్యమైన స్థానాలపై టీమ్ మేనేజ్‌మెంట్ తీవ్రంగా కసరత్తు మొదలుపెట్టింది. గిల్ స్థానంలో రిజర్వ్ బెంచ్‌లోని లెఫ్టాండ్ బ్యాటర్లలో సాయి సుదర్శన్ వైపు మొగ్గు చూపుతుండటం గమనార్హం. తొలి టెస్ట్‌లో మూడో నంబర్‌లో మెరుగ్గా ఆడిన వాషింగ్టన్ సుందర్‌ను కొనసాగించి, సుదర్శన్‌ను ఆరో నంబర్‌లో బ్యాటింగ్‌కు పంపే అవకాశం ఉంది.మరొక కీలక స్థానం స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్, సీమ్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి మధ్య పోటీగా మారింది. అక్షర్ పటేల్ మెరుగైన బ్యాటింగ్ చేయగలడు. కానీ పిచ్‌పై పచ్చిక ఉండి బౌన్స్?కు అనుకూలిస్తే రైట్ హ్యాండ్ బ్యాటర్ నితీష్ రెడ్డికి సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌గా అవకాశం దక్కే చాన్స్ ఉంది. ఐదో బౌలర్‌గా నితీష్ రెడ్డి వస్తే పేస్ బౌలింగ్‌కు సపోర్ట్ లభించడంతో పాటు రైట్ హ్యాండ్ బ్యాటర్ల సంఖ్య కూడా పెరుగుతుందని టీమ్ మేనేజ్‌మెంట్ లెక్కలు వేస్తోంది. ఏదేమైనా తొలి టెస్ట్ ఓటమి తర్వాత సరైన కాంబినేషన్?ను ఎంచుకుని సిరీస్ సమం చేయడానికి ఇండియా వ్యూహాలను సిద్ధం చేసుకుంటోంది.

# స్మృతి మంధాన పెండ్లి.. వరుడి బ్యాక్ గ్రౌండ్ తక్కువ లేదుగా..!

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియా విమెన్స్ క్రికెట్ టీమ్ వైస్ కెప్టెన్ స్మృతి మంధాన పెండ్లి పీటలు ఎక్కనుంది. తాను చాన్నాళ్లుగా ప్రేమిస్తున్న మ్యూజిక్ కంపోజర్, సింగర్ పలాష్ ముచ్చల్‌ను పెండ్లి చేసుకోనుంది. ఈ నెల 23న ఈ ఇద్దరి మ్యారేజ్ జరగనుంది. మహారాష్ట్రలోని సాంగ్లీలో జరిగే ఈ గ్రాండ్ వెడ్డింగ్‌కు సినీ, క్రికెటర్ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరవుతారని తెలుస్తోంది.

**రాజకీయ పుస్తకాలు**

ఇరు కుటుంబాలు పెండ్లికి సంబంధించిన ఏర్పాట్లలో మునిగిపోయాయి. నెల కిందటే ఇండోర్‌లో ఈ ఇద్దరి ఎంగేజ్‌మెంట్ జర్గగా.. ఈ







విషయాన్ని స్మృతి ఇన్‌స్టా పోస్టులో ఇటీవలే వెల్లడించింది. స్మృతి – పలాష్ వెడ్డింగ్ కార్డు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# నేటి నుంచి టీమిండియాతో రెండో టెస్టు... దక్షిణాఫ్రికాకు గట్టి ఎదురుదెబ్బ

- **భారత పర్యటన మొత్తానికి దూరమైన కగిసో రబాడా**
- **పక్కటెముకల గాయంతో సిరీస్ నుంచి నిష్క్రమణ**
- **రబాడా స్థానంలో జట్టులోకి వచ్చిన లుంగి ఎంగిడి**
- **రెండు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉన్న సౌతాఫ్రికా**
- **నేటి నుంచి రెండో టెస్టు**
- **భారత్‌లో చివరిసారిగా 2000 సంవత్సవరంలో సిరీస్ గెలిచిన సఫారీలు**



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో ఇప్పటికే 1-0 ఆధిక్యంలో ఉన్న దక్షిణాఫ్రికా జట్టుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడా గాయం కారణంగా రెండో టెస్టుకు కూడా దూరమయ్యాడు. పక్కటెముకల ఒత్తిడి గాయంతో బాధపడుతున్న అతడు.. గౌహతిలో జరిగే రెండో టెస్టుతో పాటు, ఆ తర్వాత జరగబోయే వైట్-బాల్ సిరీస్‌కు కూడా అందుబాటులో ఉండడని క్రికెట్ సౌతాఫ్రికా ప్రకటించింది.

కోల్‌కతాలో జరిగిన తొలి టెస్టుకు కూడా రబాడా దూరమైన సంగతి తెలిసిందే. గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడం, నొప్పి ఇంకా కొనసాగుతుండటంతో అతడిని సిరీస్ నుంచి తప్పిస్తున్నట్లు సీఎస్ఏ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. రబాడా స్థానంలో ఇప్పటికే లుంగి ఎంగిడిని జట్టులోకి తీసుకున్నారు. రబాడా నాలుగు వారాల పాటు వైద్య పర్యవేక్షణలో ఉంటాడని, రెండో టెస్ట్ ముగిసిన తర్వాత దక్షిణాఫ్రికాకు తిరిగి వెళతాడని సీఎస్ఏ వివరించింది.

రబాడా గైర్హాజరీతో గౌహతి టెస్టులో సౌతాఫ్రికా ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగే అవకాశం ఉంది. కోల్‌కతా టెస్టులో మొత్తం 8 వికెట్లు పడగొట్టి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచిన స్పిన్నర్ సైమన్ హార్మర్ సఫారీ బౌలింగ్‌కు నాయకత్వం వహించాడు. అతడికి మరో స్పిన్నర్ కేశవ్ మహారాజ్‌తో పాటు, పేస్ ఆల్‌రౌండర్లు మార్కో యన్‌సెన్, వియాన్ ముల్డర్, కార్బిన్ బాష్ సహకారం అందించారు.గౌహతి టెస్టులో గెలిచి 25 ఏళ్ల తర్వాత భారత గడ్డపై టెస్టు సిరీస్ గెలవాలని టెంబా బవుమా సేన పట్టుదలగా ఉంది. చివరిసారిగా 2000వ సంవత్సరంలో హన్సీ క్రోన్యే కెప్టెన్సీలో దక్షిణాఫ్రికా జట్టు భారత్‌లో టెస్టు సిరీస్ కైవసం చేసుకుంది.

# కపూర్ బ్యూటీ మళ్లీ సర్‌ప్రైజ్



**మస్తీ 4 ప్రీమియర్ కోసం రెడ్ కార్పెట్ లుక్‌లో ఎల్నాజ్ నోరౌజీ స్టన్స్**

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ సోనమ్ కపూర్ మరోసారి అభిమానులను సర్‌ప్రైజ్ చేసింది. 2018లో వ్యాపారవేత్త ఆనంద్ ఆహుజాను వివాహం చేసుకున్న సోనమ్ కపూర్ 2022లో మొదటి సారి తల్లి అయింది. ఆ సమయంలోనూ తాను తల్లి కాబోతున్నాను అంటూ సర్‌ప్రైజింగ్ ఫోటోలు షేర్ చేసింది. బేబీ బంప్‌తో సోనమ్ కపూర్ షేర్ చేసిన ఫోటోలు ఆ సమయంలో చర్చనీయాంశం అయ్యాయి. స్టార్ హీరోయిన్ తల్లి కాబోతుంది అంటూ తెగ ప్రచారం జరిగింది. మొదటి సారి బాబుకు జన్మనిచ్చిన సోనమ్ కపూర్ దంపతులు అతడికి వాయు అని పేరు పెట్టారు. వాయు ఇప్పుడు మూడు ఏళ్ల వయసు పిల్లాడు. ఇంతలోనే అతడు అన్న కాబోతున్నాడు అంటూ అధికారికంగా ప్రకటన వచ్చింది. వాయు అన్న కాబోతున్నట్లుగా అధికారికంగా సోనమ్ కపూర్ ఫోటోలు షేర్ చేసి మరీ ప్రకటించింది. ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

**బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రెగ్నెంట్...**

సోనమ్ కపూర్ పింక్ కలర్ డ్రెస్‌లో బేబీ బంప్‌తో ఉన్న ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సాధారణంగానే సెలబ్రిటీల యొక్క ప్రెగ్నెన్సీ వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటాయి. కానీ సోనమ్ కపూర్ యొక్క సెకండ్ ప్రెగ్నెన్సీ పెద్దగా చర్చ జరగలేదు. సోషల్ మీడియాలోనూ ఆమె ప్రెగ్నెన్సీ గురించి ప్రచారం జరగలేదు. దాంతో అసలు విషయం ఏంటో అనేది క్లారిటీ లేదు. ఇప్పుడు నోోనమ్ కపూర్ నుంచి క్లారిటీ వచ్చింది. ఆమె బేబీ బంప్ తో ఫోటో షూట్ ఇచ్చింది. దాంతో ఒక్కసారిగా అంతా సర్‌ప్రైజ్ అయ్యారు. సాధారణంగా అయితే సోషల్ మీడియాలో ప్రచారం జరిగి ఆ తర్వాత విషయాన్ని కన్ఫర్మ్ చేస్తారు. కానీ సోనమ్ కపూర్ సెకండ్ ప్రెగ్నెన్సీ విషయం గురించి వార్తలు రాకపోవడంతో ఇప్పుడు అంతా సర్‌ప్రైజ్ అవుతున్నారు అనేది సోషల్ మీడియా కామెంట్స్‌ను చూస్తే అర్థం అవుతుంది.

**సోనమ్ కపూర్ హీరోయిన్‌గా**

హీరోయిన్‌గా సోనమ్ కపూర్ సినిమాలు గతంతో పోల్చితే తగ్గించింది. 2019 సంవత్సరం వరకు వరుస సినిమాలు చేసిన సోనమ్ కపూర్ పెళ్లి తర్వాత తగ్గించింది అనేది అభిమానుల కంప్లైంట్. హీరోయిన్‌గా సోనమ్ కపూర్ వరుస సినిమాలు చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. కానీ ఆమె నుంచి మాత్రం సినిమాలు అంతగా రావడం



లేదు. 2023 లో బ్లైండ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో మెప్పించలేదు. అయినా కూడా నటిగా మంచి మార్కులు తెచ్చి పెట్టింది. ఆ వెంటనే ఒకటి రెండు సినిమా ఆఫర్లు వచ్చాయట. కానీ ఆమె మాత్రం సున్నితంగా తిరస్కరించిందని సమాచారం. రెండో ప్రెగ్నెన్సీ కారణంగా సోనమ్ కపూర్ సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. త్వరలోనే ఆమె రెండో బేబీకి జన్మనిచ్చిన తర్వాత సినిమాల్లో రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

**అనిల్ కపూర్ కుమార్తె సోనమ్ కపూర్**

బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో అనిల్ కపూర్ కుమార్తె అయిన సోనమ్ కపూర్ మొదట్లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేసింది.

సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో వచ్చిన సావరియా సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. 2007 సంవత్సరంలో ఆ సినిమా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దాంతో సోనమ్ కపూర్ వెనక్కి తిరిగి చూసుకోనవసరం రాలేదు. బాలీవుడ్‌లో దాదాపు అందరు స్టార్ హీరోలకు జోడీగా నటించడం ద్వారా స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. ఎన్నో అవార్డులు, రికార్డ్‌లను సొంతం చేసుకున్న హీరోయిన్‌గానూ సోనమ్ కపూర్ నిలిచింది. ఆకట్టుకునే అందంతో పాటు, నటిగానూ సోనమ్ కపూర్ తన సినిమాలతో మెప్పించడం జరుగుతుంది. అందుకే ఈమె సినిమాలను అభిమానించే వారు చాలా మంది ఉంటారు. సెకండ్ ప్రెగ్నెన్సీ తర్వాత సోనమ్ మళ్లీ బిజీ కావాలని అంతా కోరుకుంటున్నారు. మరి ఆమె ఉద్దేశం ఏంటో చూడాలి.



**లారిస్సా బోనేసి సొగసైన టీల్ గౌన్‌తో తల తిప్పింది**

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com